# అపొస్తలుల విశ్వాస ప్రమాణము

ఆరవ పాఠము

## రక్షణ

Manuscript

thirdmill
Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాటశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక


**ఉపోద్ఘాతము ........ 1**

**క్షమాపణ ........ 2**

**పాపము యొక్క సమస్య ........ 2**

పాపము యొక్క నిర్వచనము ........ 2

పాపము యొక్క మూలము ........ 5

పాపము యొక్క పర్యవసానములు ........ 6

**దేవుని కృప ........ 8**

తండ్రి ........ 9

కుమారుడు ........ 10

పరిశుద్ధాత్మ ........ 11

**వ్యక్తిగత బాధ్యత ........ 12**

షరతులు ........ 12

సాధనము ........ 16

**పునరుత్థానము ........ 22**

**శాపము ........ 22**

**సువార్త ........ 24**

పాత నిబంధన ........ 25

క్రొత్త నిబంధన ........ 28

యేసు పునరుత్థానము ........ 30

**విమోచనము ........ 31**

వర్తమానకాల జీవితము ........ 31

మధ్యంతర స్థితి ........ 32

నూతన జీవము ........ 34

**నిత్య జీవము ........ 36**

**సమయం ........ 36**

**శ్రేష్ఠత్వము ........ 38**

**స్థలము ........ 42**

**ముగింపు ........ 44**





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# ఉపోద్ఘాతము

ఈ పాఠములన్నిటిలోను, అపొస్తలుల విశ్వాస ప్రమాణము, ఆదిమ క్రైస్తవులు బాప్తిస్మము పొందిన సమయంలో, వారు ఒప్పుకొనిన నమ్మకములను గూర్చిన ఒక సంక్షిప్త సారాంశముగా మొదలయ్యింది అని మనము పేర్కొన్నాము. అట్టి సందర్భములో, వారి ఒప్పుకోలులోని అత్యంత భావోద్రేకముతో కూడిన భాగం, అనేకులకు, తమ వ్యక్తిగత రక్షణలో గల విశ్వాసమును వ్యక్తము చేయుచుండిన విశ్వాస ప్రమాణంలోని సూత్రములై యుండవచ్చునని ఊహించుకొనడం సులభమే.

అలాగైతే, ఇది మన విషయంలో సహితం, నిజమే కదా? మనము మన గొప్ప దేవుని — తండ్రి, కుమారుడు, మరియు పరిశుధత్మను — ప్రేమిస్తున్నాము. మనము నిర్మించుకున్న సంఘమును ఎంతో విలువైనదానిగా పరిగణిస్తాము. కాని రక్షణ మన కోసమే అనే శుభవార్త, మన అత్యంత గొప్ప ఆనందమైయున్నది. ఈ లోకంలోను మరియు రాబోవుచున్న లోకంలోను దేవుడు మనలను ప్రేమిస్తున్నాడు, ఆయన మన పాపములను క్షమిస్తున్నాడు, మరియు ఆయన మన కొరకు ఆశ్చర్యకరమైన గమ్యమును ఏర్పాటు చేసియున్నాడనే అభయంలో మనము ఆనందిస్తాము.

మనము అపొస్తలుల విశ్వాస ప్రమాణమును గూర్చి అధ్యయనము చేస్తున్న అనుక్రమములో ఇది ఆరవ పాఠం, దీనికి "రక్షణ" అనే శీర్షిక పెట్టబడింది. ఈ పాఠంలో, మనము అపొస్తలుల విశ్వాస ప్రమాణము ప్రకారం, క్షమాపణ మరియు నిత్య జీవమును గూర్చిన శుభవార్తలో గల నమ్మకమును రూఢిపరచు విశ్వాస విషయిక సుస్థిర సూత్రములను గూర్చి నేర్చుకుంటాము.

లేఖనములో, "రక్షణ" అనే పదం క్రీస్తునందలి మన రక్షణకు అనేక కోణాలున్నాయని సూచిస్తూ, నానా విధాలుగా ప్రయోగింపబడింది. "రక్షణ" అనే పదమును నేటి క్రైస్తవులు ఉపయోగించునప్పుడు, క్రీస్తు ఆయన పాపప్రాయశ్చిత్త మరణము ద్వారా మనకు ఇచ్చిన ఆశీర్వాదములు మనకు గుర్తుకు వస్తాయి, అవి తిరిగి జన్మించి దేవునితో సమాధానపరచబడుటతో ఆరంభించి, పరిశుద్ధపరచబడు ప్రక్రియలో జీవితంలో కొనసాగి, క్రొత్త ఆకాశం మరియు క్రొత్త భూమిలో మన మహిమపరచబడుటతో ముగుస్తాయి.

రక్షణలోని ఈ కోణమును గూర్చి అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఈ క్రింది విధంగా చెబుతుంది:

> పాపక్షమాపణను
> శరీర పునరుత్థానమును
> నిత్యజీవమును
> నమ్ముచున్నాను.

ఇప్పుడు ఈ మూడు ఆలోచనలు — క్షమాపణ, పునరుత్థానము మరియు నిత్య జీవము — రక్షణను గూర్చిన బైబిల్ వర్ణనను పూర్తి చేయలేవు. కాని అవి దేవుడు విశ్వాసులను వ్యక్తిగతంగా రక్షించినప్పుడు చేసే కార్యము యొక్క నిర్దిష్టమైన కోణాలలో గల నమ్మకమును ఒప్పుకొనుచున్న అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని ప్రాథమిక ప్రకటనలైయున్నవి.

అపొస్తలుల విశ్వాస ప్రమాణములో పేర్కొనబడిన రక్షణను గూర్చిన మన చర్చ, మన రక్షణకు సంబంధించిన ప్రతి ఒక్క పరిమాణమును చెర్చిస్తుంది. మొదటిగా, పాపక్షమాపణను గూర్చి మనము తెలుసుకుంటాము. రెండవదిగా, శరీర పునరుత్థానమును గూర్చిన సిద్ధాంతమును మనము అన్వేషిస్తాము. ఇక మూడవదిగా, నిత్య జీవము యొక్క స్వభావమును గూర్చి మనము యోచిస్తాము. పాపక్షమాపణ అనే అంశంతో మొదలుపెడదాము, రండి.

## క్షమాపణ

క్షమాపణను గూర్చి అపొస్తలుల విశ్వాస ప్రమాణము చెబుతున్న విషయాన్ని అర్థం చేసుకొనుటకు, మనము అతి సమీప సంబంధంగల సమస్యలను చర్చిద్దాము: మొదటిగా, క్షమాపణ అవసరమగునట్లు చేయుచున్న పాపము యొక్క సమస్య; రెండవదిగా, పాపక్షమాపణను సాధ్యము చేయుచున్న దేవుని కృప; మరియు మూడవదిగా, మన వ్యక్తిగత బాధ్యత, పాపక్షమాపణ పొందడానికి మనము చేయవలసిన విషయాలు. ముందుగా పాపము యొక్క సమస్యను గూర్చి చూద్దాము.

## పాపము యొక్క సమస్య

మనము చేసిన పాపము వలన సృష్టింపబడిన సమస్యను పరిష్కరించడం, యేసు మరణించడానికి ఒక ముఖ్య హేతువై యుండినదని బైబిలునందు నమ్మకముంచు క్రైస్తవులు గుర్తిస్తారు. పాపము మనలను దేవుని దీవెనల నుంచి వేరుచేస్తుంది, అది మనలను ఆయన శాపము క్రింద ఉంచుతుంది. ఈ సమస్యను మనకై మనమే పరిష్కరించుకొనగల మార్గమేదియును లేదు. పాపము యొక్క సమస్యను గూర్చి మనము మాటలాడుకొనునప్పుడు, దాని అర్థం ఇదే: పాపము మనలను ఖండిస్తుంది. క్రీస్తునకు వేరుగా, దాని ఉనికి లేదా దాని పర్యవసానముల నుంచి మనలను మనము కాపాడుకొనగల మార్గమేదియును లేదు.

పాపమును గూర్చి లేఖనములు బోధించు విషయాలను మనము మూడు భాగాలుగా పరిశోధిస్తాము. మొదటిగా, పాపమును లేఖనానుసారంగా నిర్వచిస్తాము. రెండవదిగా, మానవ జాతిలోని పాపము యొక్క మూలమును గూర్చి తెలుసుకుంటాము. మరియు మూడవదిగా, పాపము యొక్క పర్యవసానములను గూర్చి నేర్చుకుంటాము రండి, పాపము యొక్క నిర్వచనముతో మొదలుపెట్టుదాము.

### పాపము యొక్క నిర్వచనము

పాపమును గూర్చి బైబిలు నానా విధాలుగా మాట్లాడుతుంది. అరాచకము, తిరుగుబాటు, అతిక్రమము, అపరాధము, చెడు, ఆశించినదానిని సాధించకపోవుట వంటి పదములను అది ప్రయోగిస్తుంది మరియు పాపిష్టియైన విషయాలను వర్ణించడానికి నానా విధములైన ఇతర పదములను

కూడా ఉపయోగిస్తుంది. ఈ పదములలోని ప్రతి ఒక్కటి పాపమును గూర్చి మనకున్న అవగాహనకు ఎంతో కొంత అర్థాన్ని చేర్చుతుంది.

కాని లేఖనము పాపమును గూర్చి గాఢంగా ప్రస్తావించునప్పుడు — అది దాని సొంత నిర్వచనమును మనముందుంచుతున్నప్పుడు — ఒక పదము ఇతర పదములను మించినదై యుంటున్నట్టు అనిపిస్తుంది: అరాచకము. బైబిలు పదసముదాయములో, పాపము అత్యంత మౌలికముగా దేవుని ఆజ్ఞను ఉల్లంఘించుటయైయున్నది. అపొస్తలుడైన యోహాను 1 యోహాను 3:4లో ఇలా వ్రాస్తున్నాడు:

> పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము (1 యోహాను 3:4).

ఆజ్ఞాతిక్రమమే పాపము అని పాపమును గూర్చిన ఇదే వక్కాణింపును మనము రోమా 7:9-25, మరియు 1 కొరింథీ 15:56లో చూడవచ్చును. పాపమును గూర్చిన ఈ ప్రాథమిక భావము విభిన్నమైన అనేక క్రైస్తవ సాంప్రదాయములకు సంబంధించిన దేవశాస్త్రములో కూడా ప్రతిధ్వనిస్తుంది.

ఒక ఉదాహరణగా, వెస్ట్ మినిస్టర్ సంక్షిప్త మతోపదేశములోని 14వ ప్రశ్న మరియు సంబంధిత సమాధానం ఏమి చెబుతుందో ఒకసారి వినండి. ఈ క్రింది ప్రశ్నకు జవాబుగా:

> పాపమనగా నేమి?

మతోపదేశము ఇచ్చిన జవాబు:

> దేవుని ధర్మశాస్త్రమునకు అనుగుణ్యముగా నుండుటలో గల ఏ లోపమైనను, లేదా దేవుని ఆజ్ఞను అతిక్రమించునదేదైనను పాపమే.

ఈ జవాబు దేవుని ఆజ్ఞల విషయంలో జరుగుచుండు రెండు సాధారణమైన ఉల్లంఘనలను గుర్తిస్తుందనే విషయాన్ని గమనించండి: దేవుని ధర్మశాస్త్రమునకు అనుగుణ్యముగా నుండుటకు గల లోపము, మరియు దేవుని ఆజ్ఞను అతిక్రమించుట.

ఒక ప్రక్క దేవుని ధర్మశాస్త్రమునకు అనుగుణ్యముగా నుండుటకు గల లోపము, లేఖనము ఆజ్ఞాపించు విషయాల ప్రకారం చేయడంలో విఫలులమగుటయైయున్నది. ఈ విషయం తరచుగా మనము చేయవలసిన చేయకపోవుట లేదా నిర్లక్ష్యము చేయుట వలన కలుగు పాపమని పిలువబడుతుంది. మరొక ప్రక్క ఆజ్ఞాతిక్రమము అనగా లేఖనము నిషేధించుచున్న విషయాలను చేయుట. ఈ విధమైన ఆజ్ఞాతిక్రమము తరచుగా చేయరానివి చేయుట వలన కలుగు పాపమని పిలువబడుతుంది ఎందుకనగా మనము ఆలోచించుట, అనుభూతి చెందుట లేదా లేఖనము నిషేధించునది ఏదో ఒకటి చేయుట వలన క్రియాశీలకంగా పాపము చేస్తుంటాము.

పాపమనగా ఏమిటో నిర్వచించడానికి దేవుని ఆజ్ఞలు ప్రమాణమైయున్నవని మనము మాటలాడునప్పుడు, దేవుని ఆజ్ఞలు నిర్హేతుకమైనవి కావని లేదా ముందువెనుకలాలోచించనివి కావని సూచించడం ముఖ్యం. దీనికి భిన్నంగా, ధర్మశాస్త్రము దేవుని పరిపూర్ణమైన స్వభావము యొక్క ప్రతిబింబమైయున్నది. రోమా 7:12లో పౌలు ధర్మశాస్త్రమును వర్ణిస్తున్న తీరును గమనించండి:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది, ఆజ్ఞ కూడా పరిశుద్ధమైనదియు, నీతిగలదియు ఉత్తమమైనదియునైయున్నది (రోమా 7:12).

పౌలు ఇక్కడ చెప్పినట్టుగా, సరిగ్గా దేవుని వలెనే, దేవుని ఆజ్ఞలు కూడా ఎల్లప్పుడు పరిశుద్ధమైనవి, నీతిగలవి మరియు ఉత్తమమైనవి. దేవుని ఆజ్ఞలు ఎల్లప్పుడు ఆయన స్వభావమునకు సరిపడును.

ఇందువలన, మనము దేవుని ప్రేమిస్తున్నట్లయితే, మనము ఆయన ఆజ్ఞలు గైకొంటామని లేఖనము బోధిస్తుంది. మనము దేవుని ప్రేమిస్తున్నట్లయితే, దేవుని ప్రతిబింబించు ఆ యా విషయాలను కూడా, ఉదాహరణకు, ఆయన ధర్మశాస్త్రమును కూడా ప్రేమిస్తాము. ఈ విషయాన్ని మనము ద్వితీ 5:10, ద్వితీ 6:5-6, మత్తయి 22:37-40, యోహాను 14:15-24, మరియు ఇంకా అనేక వాక్య భాగాలలో చూడవచ్చు. 1 యోహాను 5:3లో యోహాను వ్రాసిన మాటలు వినండి:

> మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే: దేవుని ప్రేమించుట (1 యోహాను 5:3).

దేవుని యెడల గల ప్రేమ ఆయన ధర్మశాస్త్రము పట్ల విధేయతను ప్రదర్శించుటలో ప్రత్యక్షపరచబడుతుంది. కాబట్టి, మనము ఆయన ధర్మశాస్త్రమును ఉల్లంఘించినప్పుడు, దేవుని యెడల ప్రేమపూర్వకంగా మెలగడం లేదని అర్థం. కాబట్టి, మనము పాపము చేసినవారమవుతున్నాము.

> బైబిలులో దేవుని ప్రేమించుటకును, ఆయనకు విధేయులమై యుండుటకును చాలా సన్నిహితమైన సంబంధమున్నది. కేవలము దేవుని ప్రేమించడము మాత్రమే, దేవుని ప్రేమించవలెనను ఆజ్ఞను నెరవేర్చుట కాదని మనము మొట్టమొదట స్పష్టం చేసికోవలసిన విషయమని నేననుకుంటున్నాను. 'మీరు నన్ను ప్రేమించినయెడల' అని బైబిలు చెప్పునప్పుడు లేక 'మీరు నన్ను ప్రేమించినయెడల నా ఆజ్ఞలు గైకొనుము' అని క్రీస్తు సెలవిచ్చినప్పుడు, మనస్సులో ఎన్నడును లేని విధి విహితమైన, అనివార్యమైన దానవృత్తి ఉండగలదు. కాని ప్రేమ ఉన్నట్లయితే, దేవుని యందు ఆనందించుటలో స్వచ్ఛందమైన స్వయం సమర్పణ వేరుపారినదై యున్నట్లయితే, అప్పుడు గంభీరమైన, ఇష్టపడుచుండు మరియు సిద్ధంగా నున్న విధేయత, దానికి సంబంధించిన అత్యంత స్వాభావికమైన మరియు సక్రమమని ప్రకటింపబడు సాక్షాత్కారమైయుంటుంది ఎందుకనగా అది నీవు ప్రేమిస్తూ ఆయనయందు ఆనందించు దేవుని సంతోషపరచవలెనను కోరికలో వేరుపారినదైయున్నది; ఈ దేవుని మార్గము ఆయన సొంత స్వభావము వలెనే ఆధారపడదగినది మరియు నీ మంచి కొరకే అనే నమ్మకంలో అది వేరుపారినదైయున్నది.
>
> — డా. గ్లెన్ స్కోర్గి

మనము దేవుని యెడల మనకు గల ప్రేమనుబట్టి చర్యను చేపట్టుటలో విఫలులమైనప్పుడు, ఆయనకు విరోధంగా తిరుగుబాటు చేయుట ద్వారా, ఆయన ధర్మశాస్త్రమును అతిక్రమించుట ద్వారా,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

చెడు చేయుట ద్వారా, ఆశింపబడిన దానిని సాధించకపోవుట ద్వారా, పరిశుద్ధమైన, నీతిగల మరియు ఉత్తమమైన ఆయన స్వభావమును నొప్పించుట ద్వారా మనము పాపము చేసినవారమగుదుము. కాని దేవుని యెడల ప్రేమ మనలను ప్రేరేపించినప్పుడు, మనము మన సొంత అభిరుచులు మరియు స్వాధికార కోరికల కంటె ఆయన అభిరుచులు మరియు స్వాధికార కోరికలకే ఎక్కువ ప్రాధాన్యత నిస్తాము. తత్ఫలితంగా, మనము అనేక పాపములకు మరియు మన జీవితాలలో కలిగే భయంకరమైన వాటి పర్యవసానములకు దూరంగా ఉండవచ్చు.

పాపమనగా దేవుని ఆజ్ఞలను ఉల్లంఘించుట అనే నిర్వచనమును మన మనస్సులలో ఉంచుకొని, ఇప్పుడు మానవ జాతిలోని పాపమునకు గల మూలమును చూద్దాము.

## పాపము యొక్క మూలము

ఆదికాండము 3వ అధ్యాయంలో గ్రంథస్థం చేయబడిన సంఘటనలు మనలో చాలా మందికి సుపరిచితమే, అది మన మొదటి తలిదండ్రులైన ఆదాము మరియు హవ్వలు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షము యొక్క నిషేధింపబడిన ఫలమును తినడం ద్వారా దేవునికి విరోధంగా తిరుగుబాటు చేసిన విషయమును గూర్చిన నివేదకయైయున్నది. బైబిలు సంబంధమైన దృష్టికోణం దృష్ట్యా, ఇలాంటి సంఘటనలలో ఈ చర్య ఒక్కటే కాదు. ఇది సమస్త మానవ జాతి పాపము విషయంలో దోషి అగుటకును, దుర్నీతిమయమగుటకును కారణమయ్యింది. దేవశాస్త్ర పండితులు సామాన్యంగా ఈ సంఘటనను మానవజాతి పాపములోనికి పతనమగుటయని, లేదా మామూలుగా పతనము అని ప్రస్తావిస్తుంటారు.

దేవుడు మనలను సృజించినప్పుడు, మనము చాలా మంచివారమై యుంటిమని ఆది 1:26-31 వరకు గల వాక్యభాగము మనకు తెలియజేస్తుంది. ఈ సందర్భములో, "మంచి" అనే మాట, ఇది మనమేమై యుండవలెనని దేవుడు ఆశించాడో సరిగ్గా మనము అదే అయ్యుంటిమని అర్థమిస్తుంది. మన మొదటి తలిదండ్రులు నైతికంగా దేవుని నిర్మలమైన స్వరూపములై యుండిరి, దేవుడు సృజించిన లోకమును నిండించి దానిని ఏలుట ద్వారా ఆయనను సేవించడానికి సంపూర్ణంగా సరిపోయినవారైయుండిరి.

రోమా 5:12లో పౌలు సూచించినట్టు, పతనమునకు ముందు పాపము మానవ జాతిలో ప్రవేశింపలేదు. మనమెన్నడును పాపము చేయలేదు, పాపము చేయడానికి మనము ఉన్ముఖులమై యుండలేదు, పాపము చేత మనము దుర్నీతిమయమై యుండలేదు, మరియు మనలో పాపము నివసింపలేదు.

కాని ఇట్టి పాపరహితమైన స్థితిలో సహితం, మనము పాపము చేయడానికి సామర్థ్యమును మరియు సదవకాశమును కలిగియుంటిమి. దేవుడు ఆదామును మరియు హవ్వను సృజించి వారిని ఏదెను తోటలో ఉంచినప్పుడు, ఆయన వారికి అనేక విషయాలు బయలుపరచాడు. కాని ఒక ఆజ్ఞ వారు దేవుని సేవించడానికి ఇష్టపడుచున్నారో లేదో యని పరీక్షించు ఒక పరీక్షగా వారి ముందుండింది. ఆదాము మరియు హవ్వ ఏదెను తోటలోని మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలము మినహాయించి, ఇతరమైన ఏ వృక్ష ఫలమునైనా తినవచ్చునని దేవుడు అనుమతించాడని మనము ఆది 2:16, 17లో చదువుదుము. ఇట్టి ఆజ్ఞ ఉల్లంఘించబడుటకుండిన సాధ్యత ఆదాము మరియు హవ్వ పాపము చేయడానికి ఒక సదవకాశమును కల్పించింది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విచారకరంగా, ఆది 3:1-6లోని వాక్యభాగము ద్వారా మనము తెలిసికొనుచున్నట్టు, తినవద్దన్న ఫలమును హవ్వ తినునట్లు సర్పము ఆమెను మోసగించింది. ఆమె తినిన మీదట ఆ ఫలములో కొంత ఆదామునకు ఇచ్చింది, ఆదాము కూడా తిన్నాడు. దేవుని నీతిమంతమైన ఆజ్ఞను ఆదాము మరియు హవ్వ ఉల్లంఘించారు మరియు పాపము చేయడానికి బుద్ధిపూర్వకంగా ఎన్నుకున్నారు. సర్పము, వాస్తవానికి సాతానైయుండెనని ప్రకటన 12:9 సూచిస్తుంది, మరియు హవ్వ వంచింపబడిందని 1 తిమోతి 2:14 సూచిస్తుంది. అయితే సాతాను యొక్క శోధనగాని, సరికదా హవ్వ బుద్ధిహీనతగాని మన మొదటి తలిదండ్రులు చేసిన పాపమునకు ఒక మన్నింపు కాలేదు. వారిరువురును మంచిని ఎన్నుకొనుటకు బదులుగా చెడును ఎన్నుకొనుటలో దోషులయ్యారు.

పాపము ప్రాథమికంగా దేవుని ఆజ్ఞను, బయలుపరచబడిన ఆయన చిత్తమును ఉల్లంఘించుటను గూర్చినదైయున్నదని ఈ సంఘటనలలో మనము మరొక పర్యాయము గమనిస్తున్నాము. దేవుడు బయలుపరచిన ఆజ్ఞకు భిన్నమైన విధానాలలో మనము ఆలోచించినప్పుడెల్లా, మాట్లాడినప్పుడెల్లా లేక క్రియలు చేసినప్పుడెల్లా మనము మంచికి బదులుగా చెడును ఎన్నుకొనుచున్నామని అర్థం. పాపము చేయునట్లు మనము వంచింపబడినప్పటికిని లేదా మాయమాటలతో మోసగింపబడినప్పటికిని, మనము చేసిన వాటికి దేవుడు ఇంకను మనలను జవాబుదారులనుగా పరిగణిస్తాడు. అందుచేత దేవుని వాక్యమును మన హృదయాలలో దాచుకొనడం — మనము దానిని తెలిసికొనునట్లు మాత్రమే కాదు, కాని మనము దానిని ప్రేమించునట్లు — ఎంతో సహాయకరంగా ఉంటుంది. దేవుని ఆజ్ఞ మనకు తెలిసియున్నప్పుడు, పాపమును గుర్తించడానికి అది మనకు సహాయకరంగా ఉంటుంది, అప్పుడు మనము వంచింపబడము. మనము దేవుని ఆజ్ఞను ప్రేమించినప్పుడు, మనము ఆయనకు విధేయతతో లోబడుటను అది సులభతరం చేస్తుంది.

పాపము యొక్క నిర్వచనము మరియు దాని మూలమును గూర్చి తెలుసుకున్న తరువాత, పాపము యొక్క పర్యవసానములను ఇప్పుడు తెలిసికుందాము.

## పాపము యొక్క పర్యవసానములు

ఆదాము మరియు హవ్వ పాపము చేసిన తరువాత, దేవుడు మానవ జాతి అంతటికి తీర్పు తీర్చి దానిని శపించాడని లేఖనము సూచిస్తుంది. వారి ఉనికిలోని ప్రతి కోణముపై ఈ శాపము దాని ప్రభావం చూపింది. అది లేఖనముల యందంతటను తెలియజెప్పబడుతున్నట్టు వెంటనే వారి ఆత్మ సంబంధమైన మరణముగా పరిణమించింది, ఈ విషయం మనము యోహాను 5:24-25, ఎఫెసీ 2:1-5, మరియు కొలొ 2:13-14లో చూడవచ్చు. మనము యిర్మీయా 17:9 మరియు రోమా 7:18-8:11లో గమనించుచున్నట్టు, అది మన అస్తిత్వంలో, దేహం మరియు ఆత్మలో, అవినీతిని కలుగజేసింది. మనము ఆది 3:19 మరియు రోమా 5:12లో చదువుతున్నట్టు, చిట్టచివరకు అది భౌతిక మరణమునకు దారి తీసింది. చివరిగా, దేవుని తీర్పు ననుసరిస్తూ పాపము మానవజాతికి నరకంలోని నిత్య శ్రమను తెచ్చిపెట్టింది, ఈ విషయాన్ని మనము మత్తయి 5:29-30లో చూడగలము.

1834-1892 మధ్య కాలంలో జీవించిన సుప్రసిద్ధ బోధకుడైన చార్లెస్ స్పర్జన్, ఆదాము మరియు హవ్వలకు దేవుడు పెట్టిన శాపమును గూర్చి ది కర్స్ రిమువ్డ్ అనే తన ప్రసంగములో వర్ణించాడు. ఆయన బోధించినదేమనగా:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ఆ శాపంలో ఏ యే విషయాలున్నాయి? అందులో మరణము, ఈ శరీరము యొక్క మరణమున్నది . . . అందులో ఆత్మ సంబంధమైన మరణము కలదు, ఆదాము కలిగియుండిన అంతరంగ సంబంధమైన జీవితము యొక్క మరణము — ఆత్మలోని జీవము, ఇప్పుడది పరుగెత్తుకొని పారిపోయింది, పరిశుద్ధాత్మ చేత మాత్రమే అది పునరుద్ధరింపబడగలదు . . . అందులో, అన్నిటి కంటె చివరిది, అన్నిటి కంటె ఘోరమైనది, నిత్య మరణమున్నది . . . "నరకము" అనే భయంకరమైన, భీతిని గొలుపు పదములో వర్ణించబడిన మరణమున్నది.

ఇంకా ఘోరమైన విషయమేమనగా, ఆదాము మరియు హవ్వ చేసిన పాపము యొక్క పర్యవసానములు మానవ జాతి మొత్తానికే వ్యాపించాయి — స్వాభావిక తరము ద్వారా వారి వంశములో పుట్టిన ప్రతి ఒక్కరికి వ్యాపించాయి. పాపము యొక్క సార్వత్రిక విస్తరింపు వివరాలను మనము 1 రాజులు 8:46, రోమా 3:9-12, గలతీ 3:22, మరియు ఎఫెసీ 2:3 వంటి వాక్యభాగాలలో చూడగలము. ఆదాము పాపమును గూర్చి పౌలు రోమా 5:12-19లో ఏమని సెలవిస్తున్నాడో వినండి:

> ఇట్లుండగా ఒక మనుష్యునిద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను. . . ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయతవలన అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో . . . (రోమా 5:12, 19).

మనము ఇంతకు ముందు పాఠంలో నేర్చుకున్నట్టు, ఆదాము మానవ జాతి మొత్తానికి నిబంధన శిరస్సైయుండెను. దీని మూలమున, ఆదాము యొక్క పాపము అతని సంతానమంతటికి ఆరోపింపబడిందని పౌలు బోధించాడు. తత్ఫలితంగా, మనమందరమును స్వాభావికంగానే పాపులమైయున్నాము. మనము ఈ లోకంలోనికి ఆత్మసంబంధంగా చచ్చినవరమై జన్మిస్తాము, బాధ మరియు కష్టములకు లోనవుతాము, భౌతిక మరణము మనకు విధింపబడింది.

> పాపము యొక్క పూర్తి పర్యవసానములను గూర్చి అతిశయోక్తిగా చెప్పడం కష్టం; వాటిని గ్రహించడం కూడా మనకు అసాధ్యం. కాని మన పాపము సృష్టికర్తకు విరోధమైన తిరుగుబాటైయున్నది. ఆయన మహిమను అపహరించడానికి చేయబడు ప్రయాసమైయున్నది, ఆయన ఆజ్ఞను అతిక్రమించుటయై యున్నది, అది ఆయన మహిమను పొందకపోవుటయైయున్నది. ప్రతి విధానంలోని మనలను మనము దేవునికి శత్రువులనుగా చేసికొనుటయైయున్నది. పాపము, మనము దేవునితో కలిగియున్న సన్నిహిత సంబంధానికి భంగం కలుగజేస్తుంది ఎందుకనగా దేవుడు పరిశుద్ధుడు. ఆయన పాపమును చూడలేడు. ఆయన పరిశుద్ధత యొక్క పరిణామముగా, పాపముపై ఆయన తన ఉగ్రతను కుమ్మరించాల్సి ఉన్నది. కాబట్టి, మనము మానవుల పాపిష్టి పరిస్థితిని గమనించినప్పుడు, అదంతా మన సమస్యను గూర్చి మనము సంపూర్తిగా

> తెలిసికొనవలసిన విషయమైయున్నది. మనలను గూర్చి కూడా తెలిసికొనవలసిన సమస్తమైయున్నది. పాపము అనేది మనము అద్దములో చూచుకొనే దానిని అర్థం చేసుకొనునట్లు, మనము ఏమైయుండవలెనో తెలిసికొనడానికి మనకు సహాయం చేయు చిన్న, మూడక్షరాల మనస్తత్వశాస్త్రమై యున్నది. ఇట్టి దురవస్థ నుంచి మనలను మనము కాపాడుకొనగల మార్గమేదియును లేదనే విషయాన్ని కూడా అది మనకు గుర్తుచేస్తుంది. దేవుడు మాత్రమే దానిని చేయగలడు, మరియు ఆయన అట్టి కార్యమును క్రీస్తునందు చేయును.
>
> — డా. ఆర్. ఆల్బర్ట్ మొహ్లార్, జూ.

పాపము యొక్క సమస్య నిజముగా భయానకమైనదైయున్నది. సమస్త మానవాళి బొత్తిగా నశించిపోయి, దోషారోపణ చేయబడినదై దండింపబడియున్నది. మనలను మనము విమోచించుకొనగల మార్గమేదియును లేదు. మనము దేవుని తీర్పునుబట్టి శ్రమనొందవలెనని సర్వదా తీర్పు చెప్పబడింది. మనము దేవుని అనుగ్రహమును మరలా సంపాదించుకొనడానికి, లేక మనము చేసిన పాపములకు పరిహారం చేసికొనడానికి మన యెదుట మార్గమేదియును లేదు. దేవుని కృపాసహితమైన క్షమాపణగాక, రక్షణ విషయమైన నిరీక్షణ బొత్తిగా లేదు.

పాపము యొక్క సమస్యను గూర్చి తెలుసుకొనిన తరువాత, మనము పాపముల క్షమాపణను గూర్చిన మన చర్చను క్షమాపణను సాధ్యం చేయు దేవుని కృప వైపు మళ్లించవలసియున్నది.

## దేవుని కృప

దేవుడు తనమహా కృపనుబట్టి, మానవ జాతి అంతా పాప శాపము క్రింద నిలిచియుండుటను ఇష్టపడలేదు. అట్లయినను మానవాళి భూమిని నిండించి దానిని ఏలునిమిత్తం, మరియు దానిని ఆయన సన్నిధి ప్రసన్నతకు యోగ్యమైన రాజ్యముగా తీర్చిదిద్దాలని ప్రణాళిక రచించాడు. కాబట్టి, పాపము యొక్క సమస్యను పరిష్కరించడానికి ఆయన విమోచకుని పంపాడు. ఆ విమోచకుడే ఆయన కుమారుడు, అనగా యేసు క్రీస్తు అయ్యుండెను.

విమోచకుడుగా, యేసు మనలను మన అపరాధము మరియు అవినీతి నుంచి రక్షిస్తాడు; ఆయన మనలను తనతో సమాధానపరచుకుంటాడు; లోకమును పుడమిపై నున్న ఆయన రాజ్యముగా మార్చడానికైన మన సామర్థ్యమును పునరుద్ధరిస్తాడు. మనలను రక్షణకు యోగ్యులనుగా చేయడానికి, దేవుని ప్రణాళిక కేవలము మానవులమైయున్న మన సామర్థ్యముపై ఆధారపడదు. అది ప్రత్యేకమైన ప్రతినిధి ద్వారా, అనగా ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా మనకు అనుగ్రహింపబడిన దేవుని కృపపై, మనము అనర్హమైన ఆయన అనుగ్రహముపై ఆధారపడుతుంది. రోమా 3:23-24లో మనము ఈ క్రింది మాటలను చదువుతాము:

> ఏ భేదమును లేదు; అందరును పాపముచేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే,



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు (రోమా 3:23-24).

దేవుని కృపా సహితమైన కార్యముగా, క్షమాపణలో త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తులు అనగా, తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మ కలిసియున్నారు. అది తండ్రితో ఆరంభమయ్యింది.

### తండ్రి

> రక్షణ ప్రధానంగా త్రిత్వములోని త్రయమునకు సంబంధించినదై యున్నది: తండ్రి చొరవ తీసుకుంటాడు, కుమారుడు నెరవేరుస్తాడు, పరిశుద్ధాత్మ అన్వయిస్తాడు. మనము తండ్రి సంబంధం గూర్చి ఆలోచించునప్పుడు, తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మను గూర్చి మనము ఆలోచించవలసి ఉంటుంది మరియు మన రక్షణ ప్రణాళికను రచించుటలో ముగ్గురు పురుషమూర్తులు కలిసియున్నారు. ఉగ్రతను మరియు నీతిమంతమును మరియు తీర్పును స్థిరపరుస్తూనే, ముగ్గురు పురుషమూర్తులు కృపాసహితంగాను, ప్రేమపూర్వకంగాను మరియు కనికరముతోను పనులు చేయుచున్నారు. కాబట్టి చొరవ తీసుకొనుచున్నది తండ్రి అని మనము గమనించినప్పుడు, ఆయన ఈ కార్యమును కుమారుడు మరియు పరిశుద్ధాత్మల జోక్యము లేకుండా స్వతంత్రుడుగా చేయడం లేదని గ్రహించవలెను.
>
> — డా. స్టీఫెన్ వెల్లమ్

క్షమాపణ తండ్రితో మొదలయ్యింది ఎందుకనగా దానిని గూర్చిన ప్రణాళిక రచించినవాడు ఆయనే. కుమారుని ఈ లోకంలోనికి పంపించి, ఆయనను విమోచకునిగా నియుక్తి చేసినవాడు తండ్రియే అని క్రొత్త నిబంధన సువిదితంగా బోధిస్తుంది. ఈ సత్యమును మనము యోహాను 3:16-18, అపొ 2:34-36, మరియు హెబ్రీ 3:1-2లో చూడవచ్చు.

యేసు తన ప్రజలకు విమోచకుడై యుండుటకు కలిగించబడిన శక్తికి తండ్రి అధికారమిచ్చాడనియు, యేసు సిలువ మీద చేయు బలియాగమును పాపపరిహారముగా అంగీకరించునని వాగ్దానము చేసాడనియు క్రొత్త నిబంధన బోధించుచున్నది. తండ్రి మరియు కుమారుల ఈ పాత్రలను గూర్చి మనము యోహాను 10:14-18, కొలొ 1:18-20, మరియు హెబ్రీ 2:10 మున్నగు వాక్యభాగాలలో చదవగలము.

వాస్తవానికి, రోమా 3:25 తెలియజేయుచున్నట్టు, యేసును బలియాగముగా అర్పించినవాడు తండ్రియే అని తెలియుచున్నది. ఈ వాక్యభాగములో పౌలు ఏమని రచించాడో గమనించండి:

> . . . దేవుడు . . . ఆయనను కరుణాధారముగా బయలుపరచెను (రోమా 3:25).

విమోచనా ప్రణాళికను రచించుటలో తండ్రి గొప్ప రూప శిల్పియైయున్నాడు. మన పాపములను క్షమించి మనలను ఆశీర్వదించవలెనేనది, కృపాసహితమైన ఆయన ప్రణాళిక మరియు కనికరముతో

కూడిన ఆయన కోరికయైయున్నది. రక్షణను సాధ్యం చేసేది మరియు దానిని నిశ్చయపరచేది కూడా ఆయన అధికారమే.

> సిలువ యొద్ద, యేసు ప్రేమిస్తున్నాడు కాని తండ్రి ప్రేమించడం లేదనే అభిప్రాయం ఏర్పడు విధంగా, ఆయన పరలోకమందున్న తన తండ్రి ఆగ్రహమును తన ప్రజలకు విరోధంగా మళ్లించడానికి యేసు ప్రయత్నించుచున్నాడనే ఆలోచన, యేసు క్రీస్తు చేయుచుండిన ప్రాయశ్చిత్త కార్యమును గూర్చి సంభవించుచుండిన దాని విషయంలో, వాస్తవంగా దేవుని సంకల్పమును గూర్చిన చాలా గంభీరమైన అపార్థమైయున్నది. యేసు సిలువ మీద చేయుచుండిన కార్యం వాస్తవంగా దేవుడు తన ప్రజల పట్ల కలిగియుండిన పూర్వ ప్రేమ యొక్క వ్యక్తీకరణమైయున్నది. యేసు ఈ లోకానికి రావడం మరియు ఆయన సిలువ శ్రమలను భరించడం వాస్తవానికి తండ్రి యొక్క ప్రేమ వలన కలిగిన పరిణామమనే విషయం క్రొత్త నిబంధనలో ఎంత తరచుగా నొక్కి వక్కాణింపబడిందో ఆలోచించండి. మనలో ఎక్కువ మందిమి బహుశా మన క్రైస్తవ జీవితంలో మొట్టమొదట కంఠస్థం చేసే వచనం, యోహాను 3:16 ఈ విధంగా ఉద్ఘాటించుచున్నది, "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా ఆయన తన అద్వితీయ కుమారుని . . . అనుగ్రహించెను." ఈ వచనంలో ఎవరి ప్రేమ నొక్కి చెప్పబడుతుంది? యేసు ప్రేమ నుంచి తొలగించాలనే భావం నాలో ఏమాత్రము లేదు, కాని ఈ వాక్యభాగంలో నొక్కి వక్కాణింపబడుతున్న విషయం, కుమారుని అనుగ్రహించుటలో గల పరలోకమందలి తండ్రి ప్రేమయే.
>
> — డా. జే. లిగోన్ డంకన్ III

### కుమారుడు

మన క్షమాపణను నెరవేర్చు దేవుని కృపలో, మన విమోచకుడైయున్నవాడు, కుమారుడు కూడా కలిసియున్నాడు.

తండ్రి ఇచ్చిన వాగ్దానము నెరవేరుటకుగాను, యేసుగా, ఎంతో కాలంగా ఎదురుచూడబడుచుండిన మెస్సీయగా, నరావతారమెత్తిన కుమారుడు, మానవుల పాపప్రాయశ్చిత్తార్థమై ఈ లోకమునకు పంపబడెను. ఈ బోధను మనము రోమా 3:25-26, హెబ్రీ 2:14-17, మరియు హెబ్రీ 10:5-10 వంటి మున్నగు అనేక వాక్యభాగములలో చూడవచ్చు.

యేసు పాపుల స్థానంలో సిలువపై మరణించడం ద్వారా పాపప్రాయశ్చిత్తం చేసాడు. మనము చేసిన పాపము చేత సమర్థింపబడిన దేవుని శాపమును ఆయన పొందాడు. మనము పాపులముగా పరిగణింపబడకూడదు, కాని దేవునికి విధేయులమైన పిల్లలమని పిలువబడునట్లు ఆయన యొక్క సంపూర్ణమైన నీతి మన లెక్కలలోనికి చేర్చబడింది. ఈ ప్రధానాంశము కనిపించు వాక్యభాగాలకు ఉదాహరణగా, మనము యోహాను 10:14-18, గలతీ 2:20, 2 కొరింథీ 5:21, మరియు హెబ్రీ 10:9-14 మొదలగు లేఖన భాగములను తీసుకొనవచ్చును. ఎఫెసీ 1:7లో పౌలు ఈ విధంగా వ్రాస్తున్నాడు:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> దేవుని కృపామహదైశ్వర్యమునుబట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తమువలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది (ఎఫెసీ 1:7).

దేవుడు మన పాపములను ఉపేక్షించుటనుబట్టి కాదు, కాని ఆయన క్రీస్తునందు వాటికి శిక్ష విధించినందు వలన అవి క్షమింపబడినవి. అందుచేతనే మన రక్షణ విషయంలో మనము గొప్ప స్థిరనమ్మకము కలిగియుండాలని లేఖనము మనలను ప్రోత్సహిస్తుంది.

క్షమాపణ, తండ్రి మరియు కుమారుడు చేసిన ఈ కార్యములపై మాత్రమే ఆధారపడియుండుటగాక, అది పరిశుద్ధాత్మ దేవుని కృప వలన కూడా కలిగిన పరిణామమైయున్నది.

## పరిశుద్ధాత్మ

పరిశుద్ధాత్మ త్రిత్వములోని పురుషమూర్తియై యుండి, పాపక్షమాపణను మన జీవితాలకు వాస్తవంగా అన్వయింపజేస్తున్నాడు. తండ్రి పాపప్రాయశ్చిత్తమునకై ప్రణాళికలు రచించాడు మరియు కుమారుడు వాటిని నెరవేర్చాడు. కాని పరిశుద్ధాత్మ తన కార్యము చేయనంత వరకు, మన పాపములు వాస్తవంగా క్షమింపబడలేదు.

మనము క్రీస్తునంగీకరించి క్రైస్తవ విశ్వాసులమైన మొదటిసారి, ఆ క్షణం వరకు మనము చేసిన సకల పాపములను క్షమించి, పరిశుద్ధాత్మ మనలను దేవునితో సమాధానపరచును. యేసు యోహాను 3:5-8లో సెలవిచ్చినట్టు, మన ఆత్మలను తిరిగి జన్మింపజేయుట ద్వారా మనకు ఆత్మసంబంధమైన నూతన జీవమును కూడా అనుగ్రహిస్తాడు. ఈ అనుభవం "జీవార్థమైన మారుమనస్సు" అయ్యున్నదని అపొ 11:18 తెలియజేస్తుంది, ఎందుకనగా పునరుజ్జీవములోను మరియు విశ్వాసములోను మన పాపిష్టితనమును గూర్చిన దుఖము మరియు ఒప్పుకోలు ఎల్లప్పుడు కలిసి ఉంటాయి. ఈ అభిప్రాయమును 1 కొరింథీ 6:11 వంటి అనేక వాక్యభాగములు రూఢిపరచుచున్నవి.

క్షమాపణను పరిశుద్ధాత్మ మన జీవితకాలమందంతటను మనకు అన్వయించుచుండును. మన విశ్వాసమును కొనసాగించువాడు ఆయనే, మనము అనుదినము మారుమనస్సు నొందునట్లు మనలను నడిపించువాడు ఆయనే, మనలను ఎల్లప్పుడు క్షమించువాడు ఆయనే. ఈ విషయాన్ని మనము రోమా 8:1-16 మరియు గలతీ 5:5లో చూడవచ్చు. ఉదాహరణకు, పౌలు 2 థెస్స 2:13లో సెలవిస్తున్న విషయాన్ని వినండి:

> ప్రభువువలన ప్రేమింపబడిన సహోదరులారా, ఆత్మ మిమ్మును పరిశుద్ధపరచుటవలనను, మీరు సత్యమును నమ్ముటవలనను, రక్షణపొందుటకు దేవుడు ఆదినుండి మిమ్మును ఏర్పరచుకొనెను . . . (2 థెస్స 2:13).

ఇక్కడ, విశ్వాసులు పాపము మరియు దుర్నీతి నుంచి పవిత్రపరచబడునట్లు పరిశుద్ధాత్మ చేయు కార్యముల ఫలితంగా, అనగా, మనకు క్షమాపణను అన్వయించు పరిశుద్ధాత్మ కార్యముల ద్వారా వారు రక్షింపబడి యున్నారని పౌలు రచించాడు. మనము సత్యములో నమ్మకముంచుటను కొనసాగించుచుండు కొలది, పరిశుద్ధాత్మ మనకు క్షమాపణను అన్వయించుచునే యుంటాడు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ మన యెడల రక్షణార్థమైన కృపను ప్రదర్శిస్తారు. ఇది మన జీవితాలలో కనీసం మూడు అంతర్భావములను కలిగియుంటుంది. మొదటిది, మనము పాపము చేసి, ఆ మీదట క్షమాపణ మరియు రక్షణకు సంబంధించిన ఇతర కోణాల విషయమై దేవుని వేడుకొనినప్పుడు, మన విన్నపమును దైవికమైన ఈ ముగ్గురు పురుషమూర్తులకు మనము విన్నవించుకొనుటలో సరైనవారమై యుందుము. రెండవది, మనము ఈ ఆశీర్వాదములను పొందినప్పుడు, మనము దేవత్వములోని ఈ ముగ్గురు పురుషమూర్తులకు కృతజ్ఞత చెల్లింపవలసినవారమై యున్నాము. మూడవది, త్రిత్వములోని ముగ్గురు పురుషమూర్తులు కూడా మనలను ప్రేమిస్తున్నారనియు, మన విమోచనను నిశ్చయపరచు పనులు చేయుదురనియు ఎరిగినవారమై, మన రక్షణను గూర్చి మనము సంపూర్ణ నమ్మకముగలవారమై యుండవచ్చు. తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ, మన మేలు నిమిత్తమై, పాపమును గూర్చిన సమస్యను పరిష్కరించుటకై, కలిసి పనిచేయుచుందురు.

పాపక్షమాపణను గూర్చి పాపము యొక్క సమస్య మరియు దేవుని కృప దృష్టికోణముల దృష్ట్యా తెలిసికొన్నాము, గనుక క్షమాపణా పాత్రలో గల వ్యక్తిగతమైన బాధ్యతను గూర్చి నేర్చుకొనడానికి ఇప్పుడు మనము సిద్ధంగా ఉన్నామని అర్థం.

## వ్యక్తిగత బాధ్యత

దేవుడు ప్రతి ఒక్కరి పాపములను క్షమించడని లేఖనము సుస్పష్టంగా బోధిస్తుంది. కొందరు క్షమింపబడి యున్నారు, కొందరు క్షమింపబడలేదు. ఇది ఎందుచేత నిజం? మానవ దృక్పథం ప్రకారం, క్షమాపణా ప్రక్రియలో వ్యక్తిగత బాధ్యతను గూర్చిన అంశం సాధారణంగా కలిసియుంటుందనేది కారణమైయున్నది. సర్వసాధారణంగా, ఈ బాధ్యతలను నెరవేర్చువారు క్షమింపబడుదురు, కాని ఈ బాధ్యతల నుంచి తప్పించుకొనువారు క్షమింపబడరు.

వ్యక్తిగత బాధ్యతను గూర్చిన మన చర్చ రెండు భాగాలలో ఉంటుంది. మొదటిది, క్షమాపణ నిమిత్తమై సామాన్యంగా అవసరమైయున్న విషయాలని లేఖనము గుర్తిస్తున్న కొన్ని షరతులను మనము పేర్కొంటాము. రెండవది, క్షమాపణను పొందగల సాధనములను గూర్చి మనము తెలుసుకుంటాము. లేఖనము క్షమాపణతో ముడిపెడుతున్న షరతులతో మొదలుపెట్టుదాము, రండి.

### షరతులు

క్షమాపణకు అవసరమైయున్న రెండు ప్రాథమిక షరతులను గూర్చి లేఖనము తెలియజేస్తుంది. మొదటిది, క్షమాపణకు దేవుని యందలి విశ్వాసము ముందు షరతుగా కోరబడుతున్న విషయమైయున్నదని చెబుతుంది. లేఖనములో, విశ్వాసమనేది బహుముఖ భావమైయున్నది. కాని ఈ సందర్భములో, దేవుని యందలి విశ్వాసమును గూర్చి మనము నేర్చుకుంటునప్పుడు, మన మనస్సులలో ఈ క్రింది విషయాలుంటాయి.

> **దేవుని దైవికమైన సార్వభౌమత్వమును అంగీకరించుట, రాచభక్తితో ఆయనకు లోబడుట, మరియు మన విమోచకుడైన యేసు క్రీస్తు నిమిత్తమై ఆయన మన యెడల కనికరము కనుపరచునని నమ్ముట.**



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇది నేటి విశ్వాసులకు వింతైన విషయంగా వినిపించినప్పటికిని, లేఖనము తరచుగా ఇటువంటి విశ్వాసమును, "యెహోవా యందలి భయభక్తులు" అని ప్రస్తావించును.

ఉదాహరణకు, కీర్తనలు 103:8-13లో గల వాక్యభాగం క్షమాపణ విషయమైన షరతుతో కూడిన స్వభావమును ఈ క్రింది విధంగా వర్ణించుచున్నది:

> యెహోవా దయాదాక్షిణ్య పూర్ణుడు దీర్ఘశాంతుడు కృపాసమృద్ధిగలవాడు. ఆయన ఎల్లప్పుడు వ్యాజ్యెమాడువాడు కాడు ఆయన నిత్యము కోపించువాడు కాడు. మన పాపములనుబట్టి మనకు ప్రతికారము చేయలేదు మన దోషములనుబట్టి మనకు ప్రతిఫలమియ్యలేదు. భూమికంటె ఆకాశము ఎంత ఉన్నతముగా ఉన్నదో ఆయనయందు భయభక్తులు గలవారియెడల ఆయన కృప అంత అధికముగా ఉన్నది. పడమటికి తూర్పు ఎంత దూరమో ఆయన మన అతిక్రమములను మనకు అంత దూర పరచియున్నాడు. తండ్రి తన కుమారులయెడల జాలిపడునట్లు యెహోవా తనయందు భయభక్తులు గలవారి యెడల జాలిపడును (కీర్తనలు 103:8-13).

యెహోవా యందు భయభక్తులు గలవారే, క్షమింపబడినవారు, తమ అతిక్రమములు తొలగింపబడినవారనే విషయాన్ని గమనించండి.

ఇదే అభిప్రాయం బైబిలు యందంతటను కనబడుతుంది. ఉదాహరణకు, 2 దిన 30:18-20 ద్వారా, యెహోవాను ఆశ్రయింప తమ మనస్సులను నిలుపుకొనిన ప్రతి ఒక్కరిని ప్రభువు క్షమించాడని తెలుస్తుంది. మార్కు 4:12లో, ప్రభువును తెలుసుకొని ఆయనను అర్థం చేసుకొనువారు మాత్రమే క్షమాపణ కొరకు ఆయన యొద్దకు రావచ్చునని యేసు సూచించాడు. అపొ 26:17-18 ప్రకారం, ప్రభువు యొక్క మహిమ మరియు శక్తి యొక్క సత్యము పట్ల మనో నేత్రములు తెరువబడినవారికి మాత్రమే క్షమాపణ ప్రాప్తిస్తుంది.

విరిగి నలిగిన హృదయం, లేఖనముల ప్రకారం క్షమాపణ నిమిత్తమైన రెండవ సామాన్య షరతైయున్నది. విరిగి నలిగిన హృదయం అనగా:

> పాపమును గూర్చిన యథార్థమైన దుఖము; దేవుని ధర్మశాస్త్రమును ఉల్లంఘించుటను గూర్చిన నిజమైన ఖేదము.

ఇది తప్పుచేసి దొరికిపోయినప్పుడు లేదా శిక్షింపబడినప్పుడు కేవలము దుఖించుట కాదు, కాని దేవుడు కోరుచున్న విషయాలు పరిశుద్ధము, మరియు ఆయనను ఘనపరచుటకు విఫలులైన విషయమై ఏర్పడు విరిగి నలిగినా హృదయం అనే విషయంతో సమ్మతించుటయై యున్నది.

> విరిగినలిగిన హృదయం అని అన్నప్పుడు, నీవు మరియు నేను, మన అపరాధిత్వ భావమును గ్రాహ్యము చేసికొనవలసి యున్నదని అర్థము. దావీదు, బత్షెబతో పాపము చేసిన తరువాత అతనిలో ఏర్పడిన దుస్థితిని గూర్చి నేను ఆలోచిస్తున్నాను. అవును, దావీదు బత్షెబకు విరోధంగా పాపం చేశాడు, గనుక బత్షెబ యొక్క భర్తకు విరోధంగా కూడా పాపం చేశాడని అర్థం. అతడు పాత



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> నిబంధన సంఘానికి విరోధంగా పాపం చేశాడు, కాని చివరకు "నీకు, కేవలము నీకే విరోధముగా నేను పాపము చేసియున్నాను, నీ దృష్టి యెదుట నేను చెడుతనము చేసియున్నానని" దేవుని యెదుట ఒప్పుకొంటున్నాడు. మరియు ఇక్కడ హృదయ అనుతాపమును మీరు గమనించవచ్చు. దీనికి ఆధునిక కాలంలో, "విరిగినలిగిన హృదయం," అనే పదము సరిపోతుందని నేననుకుంటున్నాను మరియు దేవుని సన్నిధిలో మనము బహుగా నలుగగొట్టబడుటకు దేవుని వాక్యం, పరిశుద్ధాత్మ అవసరమగున.
>
> — డా. డెరెక్ డబ్ల్యు. హెచ్. థామస్

ఉదాహరణకు, 2 సమూ 11వ అధ్యాయాన్ని చదివినట్లయితే, దావీదు బత్షెబతో వ్యభిచరించి, ఆ తరువాత ఆమె గర్భవతి యనే విషయాన్ని దాచిపెట్టడానికి ఆమె భర్తయైన ఊరియా హతమార్చబడు ఏర్పాటును చేసిన సందర్భంలో, అటుపిమ్మట దావీదు ఎటువంటి పరితాపమునైనను ప్రదర్శింపలేదని అర్థమవుతుంది. బత్షెబ దావీదు కుమారునికి జన్మనిచ్చేటంత వరకు, దావీదు తన చర్యల ఫలితంగా ఎటువంటి దుఖమునైనను అనుభవించకుండా జీవించాడు. కుమారుడు పుట్టిన పిమ్మట, మనము 2వ సమూ 12వ అధ్యాయం ద్వారా తెలుసుకొనుచున్నట్టు, ప్రవక్తయైన నాతాను దావీదును కలుసుకొని అతని పాపము విషయంలో దావీదును హెచ్చరించాడు, గద్దించాడు. అప్పుడు మాత్రమే దావీదు తాను చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు, దాని విషయంలో అతడు దోషియని బహుగా ఒప్పింపబడ్డాడు. ఆ తరువాత, యథార్థమైన విరిగినలిగిన హృదయంతో, తాననుభవించిన ప్రగాఢ దుఖమును మరియు అనుతాపమును వ్యక్తం చేయడానికి దావీదు 51వ కీర్తనను రచించాడు, అది అతని పశ్చాత్తాపముతో కూడిన మారుమనస్సును గూర్చిన గొప్ప కీర్తనయైయున్నది. కీర్తనలు 51:6, 17లో దావీదు ఏమని వ్రాస్తున్నాడో గమనించండి:

> నీవు అంతరంగములో సత్యము కోరుచున్నావు . . . విరిగిన మనస్సే దేవునికిష్టమైన బలులు దేవా, విరిగి నలిగిన హృదయమును నీవు అలక్ష్యము చేయవు (కీర్తనలు 51:6, 17).

దేవుని క్షమాపణ పొందడానికి, తాను చేసిన పాపము విషయంలో అతడు దేవుని దృష్టికోణాన్ని పంచుకొనాల్సిన అవసరముండినదని దావీదు గుర్తించాడు. ఆయన చేసిన దానిని ద్వేషించాల్సిన అవసరం ఏర్పడింది, దానిని గూర్చి యథార్థంగా భిన్నుడు కావలసి వచ్చింది.

విరిగి నలిగిన హృదయమును గూర్చిన ఇదే వక్కాణింపును మనము కీర్తనలు 32:1, 2లో చూడగలము, వారి అంతర్యములో కపటములేనివారికి క్షమాపణ ప్రాప్తించునని అక్కడ చెప్పబడుతుంది. వారి పాపమును త్యజించువారికి దేవుని జాలి చూపబడునని మనము యెషయా 55:7లో చూస్తాము. వారి పాపము విషయంలో తమ హృదయాన్ని కఠినపరచుకొనువారికి క్షమాపణ ప్రాప్తించదనే విషయాన్ని మానము యిర్మీయా 5:3లో గమనిస్తాము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> మనము, మన మనస్సులను దేవుని పరిశుద్ధతపై కేంద్రీకరించుట ద్వారా, మారుమనస్సుకు కేంద్రమైయున్న విరిగినలిగిన హృదయాన్ని అలవరచుకుంటామని నేనేనుకుంటున్నాను. అవిధేయులైన వారితో సహవాసము చేయక, కాని అవిధేయతకు తీర్పు తీర్చుచు, అతిక్రమమును చేయువారి పాపమునకు ప్రతిఫలం కలుగజేయు దేవుని గూర్చి ఆదికాండము మొదలుకొని ప్రకటన గ్రంథం వరకు బైబిలు సెలవిస్తున్న విషయాలను మననం చేయడం ద్వారా మనము ఈ పనిని చేయగలము. ఇదే నిజమైన దేవుని పరిశుద్ధత. మనము దేవుని పరిశుద్ధతను గూర్చి మథనపడుచుండగా, మరొకసారి వెనుదిరిగి మన సొంత జీవిత విధానాలను పరిశీలనగా పరీక్షించుకొని, మనము అతిక్రమించిన, అవిధేయతను ప్రదర్శించిన, దేవుడు సెలవిచ్చుచుండిన విషయాలను పెడచెవిని పెడుతూ మన సొంత మార్గంలో దూరముగా వెళ్లిపోయిన, ఆయనకు గౌరవ భంగం కలిగించు రీతిలో మన జీవితాలను గందరగోళం చేసుకున్న, కొన్ని విధానాలను మాత్రమే పునస్సమీక్షించుకుందాము. ఆ తరువాత, నాకు రావలసియుండిన పాప ప్రతిఫలమంతా ఇప్పుడు వాస్తవానికి క్రీస్తు భుజాల మీద పడిన మరియు సహించిన దాని విషయమై మరొకసారి ఆలోచిద్దాము. నా పాపములు ఎంత బాధాకరమైనవై యుండినవో, దేవుని శరీరధారియైన కుమారుని మరణము ద్వారా మాత్రమే వాటి నుంచి నాకు ప్రాయశ్చిత్తం ప్రాప్తిస్తుందనియు, ఇది నాకు తెలుపుతుంది. దేవుని పరిశుద్ధత దృష్ట్యా నా పాపములు ఎంతో దారుణమై యుండినవను విషయాన్ని మరియు వాటిని వదులుకొనవలసిన అవసరాన్ని స్వాధికారంతో కోరిన విషయాన్ని కూడా నేను తెలుసుకుంటుండగా, పాపము ఎంతో బాధకరమైనదను నా అవగాహన మరి ఎక్కువ నిశితమైనదవుతుంది, నా అనుతాపము లోతైనదవుతుంది, మరియు తద్వారా నన్ను నేను దేవుని పరిశుద్ధతకు అంకితం చేసుకొనవలెననియు, మరియు ప్రాయశ్చిత్తం ఆవశ్యకమగుటకు కారణమైన పాపములను గూర్చి నేనెంతో ఖిన్నుడనై, నేను వాటిని నిజముగా ద్వేషిస్తున్నానని దేవునికి చెప్పవలెననియు, నిజాయితీతో కూడిన ప్రయత్నం మరలా మరలా ఎన్నోసార్లు చేయబడుతుంది.
>
> — డా. జే. ఐ. పెక్కర్

విశ్వాసము మరియు విరిగినలిగిన హృదయానికి సంబంధించిన షరతులు, మనము విశ్వాసులమైనా కాకపోయినా, ప్రతి ఒక్కరి జీవితానికి ముఖ్యమైయున్నవి. క్రీస్తును తమ ప్రభువుగాను మరియు రక్షకునిగాను స్వీకరించనివారి విషయంలో, వారి పాపములు క్షమింపబడి, వారు క్రీస్తునందు నూతన జీవితమును ఆరంభించుట కొరకు వారు దేవుని యొద్దకు వచ్చుటకు ఈ షరతులు వారికి సదవకాశములైయున్నవి. ఇదివరకే ప్రభువునకు చెందిన మన విషయంలో, మనము స్థిర విశ్వాసంతో కూడిన జీవితములు జీవించాల్సి ఉన్నదనియు, మనము చేయుచునేయున్న పాపములను గూర్చి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యథార్థంగా ఖిన్నులము కావలసియున్నదనియు, గుర్తుచేయడానికి ఇవన్నీ మనకు జ్ఞాపకాలైయున్నవి, అప్పుడు మనము పాపక్షమాపణ పొందుచు, అనుదినం పవిత్రపరచబడుచుందుము.

ఒకడు దేవుని క్షమాపణ పొందడానికి దేవునియందలి విశ్వాసము మరియు విరిగినలిగిన హృదయం ఆవశ్యకమను షరతులను గూర్చి మనము నేర్చుకున్నాము గనుక, మనము క్షమాపణ పొందడానికి అందుబాటులో నున్న సర్వసామాన్యమైన సాధనములను గూర్చి ఇప్పుడు తెలుసుకుందాము.

## సాధనము

కొన్ని పర్యాయాలు, కృపాసాధనమునకును మరియు కృపాధారమునకును మధ్య గల వ్యత్యాసాన్ని వివేచించుటలో క్రైస్తవులు విఫలులవుతారు. తత్ఫలితంగా, కృపను పొందడానికి, దేవుడు మన యెడల కృపగలవాడై యుండునట్లు ఆయనను బలవంతము చేయుటకు సహితం కృపాసాధనమును ఉపయోగించుకొనవచ్చునని వారు పొరపాటున అర్థం చేసుకుంటారు. కాబట్టి, సాధనమునకును మరియు ఆధారమునకును మధ్య గల తారతమ్యమును స్పష్టంగా వివేచించుట ముఖ్యం. ఈ వ్యత్యాసమును మనము అర్థం చేసుకోడానికి, ఒకనికి తగిలిన గాయము నుంచి వాడు కోలుకోడానికి వానికి శారీరక చికిత్స అవసరమవుతుందని అనుకోండి. ఈ చికిత్స చాలా ఖరీదుతో కూడినది, గనుక దాని ఖర్చులను ఒక దాత చెల్లించాడు. ఈ విషయంలో, గాయపడిన వ్యక్తి సంపూర్ణంగా కోలుకోడానికి సహాయపడిన సాధనము చికిత్స అని మనము చెప్పుకొనవచ్చు. కాని అతడు కోలుకొను నిమిత్తము అందజేయబడిన ఆర్థిక ఆధారం, విరాళమవుతుంది.

ఒక చర్య లేదా ఒక పరిణామము దానిపై ఆధారపడుటకు పునాదియై లేదా యోగ్యతయై యుండునది ఆధారమనియు, ఇట్టి చర్య లేదా పరిణామము చేయు ఉపకరణము లేదా యంత్రాంగము సాధనమనియు చెప్పుకొనడం ద్వారా మనము ఈ తేడాలను క్రోడీకరించవచ్చు.

దేవుని క్షమాపణను మరియు కృపను పొందుటను గూర్చిన విషయానికొస్తే, అందుకు ఆధారము ఎల్లప్పుడు క్రీస్తు యొక్క యోగ్యతయై యుంటున్నది, ఇట్టి యోగ్యతను ఆయన విధేయతాపూర్వకమైన తన జీవితము మరియు త్యాగపూరితమైన సిలువ మరణము ద్వారా సంపాదించుకున్నాడు. ఈ విషయాన్ని మనము మత్తయి 26:28, కొలొ 1:13-14, మరియు 1 యోహాను 2:12లో చూడవచ్చు. క్షమాపణ ఎల్లప్పుడు సంపాదించుకొనబడుతుంది. అయితే అది క్రీస్తు చేత సంపాదించుకొనబడింది, మన చేత కాదు. మరియు సమస్త కృప మన జీవితములను అన్వయింపబడుటకు మౌలికమైన సాధనము, విశ్వాసము. అది దేవుని యెదుట ప్రత్యక్షంగా చేయబడినా, లేదా కృపాసాధనము ద్వారా తెలియజెప్పుకొనబడినా, దేవుడు తన కృపను మరియు ఇతర దీవెనలను మన జీవితములకు అన్వయింపజేయడానికి ఉపయోగించు మౌలికమైన సాధనము, విశ్వాసమే.

విశ్వాసము ప్రయోజనపడుటకు అది సామాన్యంగా ప్రయోగించు నానావిధ సాధానములను లేఖనము పేర్కొనుచున్నది. ఈ పాఠములోని మన అధ్యయన ఉద్దేశముల నిమిత్తము, ప్రార్థనతో మొదలుపెట్టుచు, ఇట్టి ఇతర సాధనములను మనము రెండు సర్వసాధారణమైన వర్గములుగా క్రోడీకరించవచ్చు.

లేఖనములయందంతటను, ఆయన కృప మరియు క్షమాపణ కొరకు దేవునికి మొరపెట్టుకోడానికి ప్రార్థన ఒక సర్వసాధారణమైన సాధనమైయున్నదని నివేదింపబడింది. ఉదాహరణకు, ఒప్పుకోలు



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరియు మారుమనస్సు సూచించు ప్రార్థనలు, తద్వారా పరిశుద్ధాత్మ మనకు క్షమాపణను అన్వయించు విశ్వాసమునకు వ్యక్తీకరణములై యున్నవని బైబిలు సాధారణంగా తెలియజేస్తుంది. ఈ ప్రార్థనల కార్యసార్థకతను గూర్చి 1 రాజులు 8:29-40, కీర్తనలు 32:1-11, అపొ 8:22, 1 యోహాను 1:9, మరియు ఇతరమైన ఇంకా అనేక వాక్యభాగాలు మనకు బోధిస్తున్నాయి.

ఇటీవలనే ప్రభువు నంగీకరించినవారికి, ఒప్పుకోలు మరియు మారుమనస్సును సూచించు విశ్వాస సహితమైన ప్రార్థనలు, తద్వారా పరిశుద్ధాత్మ వారి జీవితములకు క్షమాపణను మరియు రక్షణను అన్వయించు సాధనములైయున్నవి. ఇందు చేతనే, ఒకడు క్రీస్తు నంగీకరించుటను సంఘము "జీవార్థమైన మారుమనస్సు" అని అపొ 11:18లో ప్రస్తావించింది. విశ్వాసులందరి విషయంలో, ఒప్పుకోలు మరియు మారుమనస్సును సూచించు ప్రార్థనలు మన జీవితాలలో దేవుని కృపను పొందడానికి ముఖ్యమైన సాధనములై యుండుట కొనసాగుచునే యుండును. 1 యోహాను 1:9లో ఇలా వ్రాయబడియున్నది:

> మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును (1 యోహాను 1:9).

యేసు క్రీస్తు మన కోసం చేసిన బలియాగము ఆధారంగా దేవుడు మన పాపములను ఉచితంగా క్షమిస్తాడనేది సువార్త యొక్క ఆశ్చర్యకరమైన వార్తయైయున్నది. గనుక మనము మామూలుగా విశ్వాసముతో మనవి చేసుకొనడం ద్వారా ఈ క్షమాపణను పొందవచ్చు.

> మరొక విషయం తెలుసా, "పరలోకమందున్న తండ్రీ, నన్ను క్షమించమని" మనవి చేసుకుంటూ కేవలం ఆయన యొద్దకు వస్తే చాలు, దేవుడు పాపులను క్షమిస్తాడని నీవు బోధించినట్లయితే, అది దేవుని కృపను చౌకబారు విషయంగా చేస్తుందని అనేక జానపదులు అనుకుంటుంటారు. కాని, అసలు విషయం ఏమనగా, మనము పొందిన మారుమనస్సు మనలను రక్షిస్తుందని కాదు, లేదా దేవుడు మనలను క్షమించడానికి అది ఆధారమైయున్నదని కాదు, కాని అపరిమితముగా విలువగలదైయున్న మరియు లెక్కింప శక్యము కానంతగా ఖరీదైనదైయున్న ఆయన అద్వితీయ కుమారుని మరణము ద్వారా, మన క్షమాపణకు మరియు మనము సమాధానపడుటకు అవసరమైన ఆధారాన్ని దేవుడు తానే సమకూర్చాడు గనుకనే, అది దేవుని కృపను హెచ్చిస్తుందనేది అసలు విషయమైయున్నది.
>
> — డా. జే. లిగోన్ డంకన్ III

> యేసు క్రీస్తు, దేవుని కుమారుడు, త్రిత్వములోని రెండవ పురుషమూర్తి ఈ లోకానికి వచ్చి ముప్పై సంవత్సరములు వినయపూర్వకముగా మరియు దాసుని స్వరూపముదాల్చి గడిపిన మీదట శ్రమలనుభవించి సిలువ మీద మరణించాడు —

మన పాపముల నిమిత్తమైన జరిమానా చెల్లించుటకై, పాపము యొక్క నిత్య ఋణమును సిలువ మీద భరించాడనేది వాస్తవము. ఇది నిత్యమైన ఖరీదు, నిత్యమైన వెల, మన పాపముల కొరకు చెల్లింపబడిన అపారమైన వెల. కాబట్టి ఇది చౌకబారు కృప కానే కాదు. ఇది ఎప్పుడైనాగాని సాధింపబడిన అత్యంత ఖరీదైన కృప. మనము ఈ కృపను ఉచితముగా పొందుతున్నాము, కాని యేసు తన సమస్తమును మన కోసం అర్పించుకున్నందు వలననే ఇది సాధ్యమయ్యింది.

— డా. మార్క్ స్ట్రాస్

ఆయన యొద్దకు వచ్చి, మామూలుగా, "ప్రభువా, నన్ను క్షమించుమని" మనవి చేసికొనువారందరు క్షమింపబడుదురు. ఇలా జరగడము, క్షమాపణ కొరకైన వారి మనవి ఘనమైనదైయుండినదని కాదు, లేదా వారి మారుమనస్సు చాలా మంచిదై యుండినదని కాదు, కాని మనము మన పరలోకమందున్న తండ్రితో కూడా తిరిగి సహవసించడానికి అవసరమైన దానంతటిని యేసు సంపూర్తిగా సమాప్తము చేసినందువలననే ఇది సాధ్యమయ్యింది.

— డా. జే. లిగోన్ డంకన్ III

క్షమాపణ కొరకు సాధారణమైన సాధనములుగా ప్రయోజనపడు, ఒప్పుకోలు మరియు మారుమనస్సును సూచించు ప్రార్థనలతోపాటు, కొన్ని పర్యాయములు అసాధారణమైన క్షమాపణా సాధనములుగా విజ్ఞాపనా ప్రార్థనలు పనికి వచ్చునని పేర్కొనడానికి మనము కొంచెము ఆగవలసి యుంటుంది. విజ్ఞాపనము అనగా: ధ్యానము; లేక విన్నపము లేదా మరొకరి పక్షాన చేయబడు ప్రార్థన అని నిర్వచింపబడవచ్చు.

కార్యసార్థకమైన విజ్ఞాపనా ప్రార్థనలు చేసినవారి గూర్చినవి బైబిలు సంబంధమైన అనేక ఉదాహరణములు లేఖనముల యందు గ్రంథస్థం చేయబడియున్నవి. మోషే చేసిన విజ్ఞాపనా ప్రార్థన ఫలితంగా, దేవుడు ఇశ్రాయేలీయుల పాపమును క్షమించిన విషయాన్ని మనము సంఖ్యా 14:19, 20లో చూడగలము. పస్కా భోజనమును గూర్చి హిజ్కియా చేసిన విజ్ఞాపనకు ప్రతిస్పందిస్తూ అందునిమిత్తము తమ్మునుతాము సరిగా సిద్ధపరచుకొనని ప్రజలను దేవుడు క్షమించిన వివరమును మనము 2 దిన 30:18-20లో చూడవచ్చు. యోబు తన పిల్లల నిమిత్తము క్రమప్రకారంగా కార్యసార్థకమైన విజ్ఞాపనా బలులర్పించిన సంగతిని మనము యోబు 1:5 ఆధారంగా తెలిసికొనగలము. పాపము చేసిన వారి పక్షమున సంఘ పెద్దలు క్షమాపణ సంపాదించవచ్చునని యాకోబు బోధించినట్లు మనము యాకోబు 5:14-15 ఆధారంగా నేర్చుకొనగలము. విశ్వాసులు చేయు విజ్ఞాపన ప్రార్థనలకు ప్రతిస్పందిస్తూ దేవుడు క్షమాపణను ఎల్లప్పుడూ అన్వయించడు. కాని ఆయన అలా అన్వయించిన సందర్భాలు అనేకమున్నాయి.

మనుష్యులు చేయుచుండు ఈ విధమైన విజ్ఞాపన ప్రార్థనలను మించి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ కూడా ప్రజల కోసము విజ్ఞాపనములు చేయుచుందురు. యేసు చేయు విజ్ఞాపన యెషయా



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

53:12, రోమా 8:34, మరియు హెబ్రీ 7:25, మున్నగు వాక్యభాగాలలో పేర్కొనబడింది. రోమా 8:26-27లో పరిశుద్ధాత్మ చేయు విజ్ఞాపనను గూర్చి బోధింపబడింది.

సంస్కారములు, లేదా అనేక ఆధునిక ప్రొటెస్టెంటు సంఘములు "ఆచారములు" అనగా, బాప్తిస్మము మరియు ప్రభువు భోజనము అని పిలుచునని, క్షమాపణా సాధనమునకు సంబంధించిన రెండవ సర్వసాధారణమైన వర్గమైయున్నది.

మనము "సంస్కారము" అనే పదమును ప్రయోగించునప్పుడు, మనము రోమన్ కాథలిక్ సంఘములు ఆచరించు ప్రభువు భోజనము మరియు బాప్తిస్మము విషయమైన దృష్టికోణమును గూర్చి మాటలాడుట లేదనే విషయం మనకు స్పష్టంగా తెలిసియుండవలెను. విశేషంగా, ప్రభువు భోజనము మరియు బాప్తిస్మమును సూచించడానికి, "సంస్కారము" అనే పదము అనేక ప్రొటెస్టెంటు సంఘ శాఖోపశాఖల చేత చరిత్ర ప్రసిద్ధంగా ప్రయోగింపబడుచున్నది. ఈ ఆచారములు ప్రత్యేకమైనవి, మన విశ్వాసము ప్రకరించబడి మనము ఆయన ఆశీర్వాదములను పొందగల సాధనములుగా దేవుడు సంఘమునకిచ్చిన పరిశుద్ధమైన నియమములైయున్నవి. ఈ ఆచారములు పనిచేయు తీరునకు సంబంధించిన వివరముల విషయంలో ప్రొటెస్టెంటు సంఘముల సాంప్రదాయములు భిన్నంగా ఉంటున్నవి. కాని ఈ సంస్కారములు ఏదో ఒక విధంగా ప్రత్యేకమైనవై యున్నవని వారందరు ఏకీభవిస్తారు.

ప్రభువు భోజనము మరియు బాప్తిస్మము క్షమాపణ సాధనములైయున్నవని ఇతరులు మాటలాడుచుండుట క్రైస్తవులు విన్నప్పుడు, కొన్ని పర్యాయాలు వారు అనుమానిస్తుంటారు. కాబట్టి, ఈ నియమములను కార్యసార్థకం చేయడానికి, అవి తమంతట తామే ఏదో ఒక విధమైన యోగ్యతగలవై ఉన్నాయని మనము చెప్పుకొనడం లేదని నొక్కి వక్కాణించడం ముఖ్యం. ఇవి క్షమాపణకు ఆధారం కావు.

అదే సమయంలో, ప్రభువు భోజనము మరియు బాప్తిస్మము ద్వారా మనము మన విశ్వాసమును ప్రకటించినప్పుడు, మన జీవితాలకు క్షమాపణను వర్తింపజేయడానికి పరిశుద్ధాత్మ ఈ నియమములను ఉపయోగించుకుంటాడని బైబిలు బోధిస్తుంది.

బాప్తిస్మము కృపా సాధనమై యున్నదని మార్కు 1:4, అపొ 2:38, రోమా 6:1-7, మరియు కొలొ 2:12-15 వంటి వాక్యభాగాలలో చెప్పబడుతుంది.

ఉదాహరణకు, అపొ 22:16లో అననీయ అను ఒక శిష్యుడు పౌలుతో చెప్పుతున్న మాటలు వినండి:

> గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమునుబట్టి ప్రార్థనచేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొనుమని చెప్పెను (అపొ 22:16).

ఈ ఆదేశములలో, పౌలు యొక్క పాపములు బాప్తిస్మము ద్వారా క్షమింపబడునని లేక "కడిగివేయబడునని" అననీయ సూచించాడు.

సహజంగానే, బాప్తిస్మము, క్షమాపణ నిమిత్తం ఆవశ్యకమైన సాధనము కాదు. ఇతర మార్గముల ద్వారా కూడా మనము క్షమింపబడగలము. ఉదాహరణకు, యేసుతో పాటు సిలువ మరణము నొందుచుండిన సమయంలో యేసు నందు విశ్వాసముంచిన దొంగ ఎన్నడును బాప్తిస్మము పొందలేదు.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

అట్లయినప్పటికిని, అతడు క్షమింపబడి రక్షింపబడిన విషయాన్ని లూకా 23:43 సూచిస్తుంది. కాబట్టి, క్షమాపణ మరియు రక్షణ, బాప్తిస్మము పొందినవారికి మాత్రమే అందుబాటులో ఉంటున్నవనే పొరపాటు ఆలోచన మనకు రాకూడదు. ఇంకా, బాప్తిస్మము సామాన్యంగా క్షమాపణ మన జీవితాలకు అన్వయింపబడునట్లు ఉపయోగపడు ఒక సాధనంగా పనికి వస్తుందనే విషయాన్ని లేఖనము చాలినంత వివరంగా స్పష్టం చేస్తుంది.

ఇదే విషయం ప్రభువు భోజనం గూర్చి కూడా వాస్తవమైయున్నది. ప్రభువు భోజనములో పాలుపంచుకొనుటకు, క్రీస్తు మరణము వలన కలుగు క్షమాపణ వంటి మేలులను పొందడానికి ప్రయోజనపడు సాధనమైయున్నదని పౌలు సువిదితంగా బోధించాడు. 1 కొరింథీ 10:16లో పౌలు ఏమి వ్రాసాడో గమనించండి:

> మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలు పుచ్చుకొనుటయేగదా? మనము విరుచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలుపుచ్చుకొనుటయేగదా? (1 కొరింథీ 10:16)

ఇవి అలంకారయుక్తమైన ప్రశ్నలైయుండినవి. సహజంగానే, ఈ ప్రశ్నలకు సమాధానం, "అవును" అని పౌలు పత్రికను చదువుచుండిన ప్రతి ఒక్కరికి తెలుసు. ప్రభువు భోజనములో విశ్వాసముతో పాల్గొనుట ద్వారా, మనము క్రీస్తుతో ఐక్యమవుతున్నాము.

పాపములు క్షమింపబడుట క్రైస్తవ జీవితముల యందంతటను మనము అనుభవించు ఒక గొప్ప రక్షణ ఆశీర్వాదం. మనము నూతనంగా ప్రభువు నంగీకరించినవారమైనా, లేక జీవిత కాలమంతటి విశ్వాసులమైనా, క్షమాపణ అనేది క్రీస్తుతో మన నడవడిలో నిరంతరాయంగా కొనసాగుచునుండు ఒక కోణమైయున్నది. ఇది అనేక ఇతర ఆశీర్వాదములను కూడా కలుగజేస్తుంది.

జాన్ వెస్లీ, మెథడిస్ట్ సంఘ స్థాపకుడు మరియు 1703-1791 వరకు జీవించినవాడు, క్షమాపణను గూర్చి తన ప్రసంగము సంఖ్య 26లో వర్ణిస్తూ, కొండ మీద ప్రసంగములోని విషయాలను వివరణాత్మకంగా తెలియజెప్పాడు. ఆయన చెప్పిన మాటలను వినండి:

> మనము పాపక్షమాపణ పొందిన వెంటనే, ఆయన యందుంచబడిన విశ్వాసము ద్వారా, పరిశుద్ధపరచబడిన వారిలో అనేకులు పొందిన అవే ఆశీర్వాదములను మనము పొందుదుము. పాపము దాని బలమును కోల్పోతుంది: కృప క్రింద, అనగా, దేవుని అనుగ్రహములో ఉన్నవారిపై దానికిక ఎలాంటి పెత్తనం లేదు. ఇప్పుడు క్రీస్తు యేసు నందున్నవారికి ఏ శిక్షావిధియు లేదు గనుక, వారు పాపము మాత్రమేగాక సంబంధిత అపరాధ భావము నుంచి కూడా విడిపింపబడి స్వతంత్రులుగా చేయబడ్డారు. ధర్మశాస్త్రము యొక్క నీతి వారియందు నెరవేర్చబడింది, గనుక వారిక మీదట శరీరమును అనుసరించి కాదు కాని ఆత్మను అనుసరించి నడుచుకొందురు.
>
> పాపక్షమాపణ, కొన్ని విధాలుగా, క్రైస్తవులమైన మనము కలిగియున్న అత్యంత ప్రశస్తమైన వాస్తవమైయున్నదని నేననుకుంటాను. ప్రాథమికంగా మన పాపముల



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

విషయంలో మనము క్షమింపబడుట అనగా, దేవునితో, మన సృష్టికర్తయైన వానితో సరైన సంబంధం కలిగియుండుట యని అర్థం. నేటి లోకాన్ని గమనించినప్పుడు, వారి జీవితానికొక అర్థం, ప్రాముఖ్యత, ఉద్దేశం ఉండాలని ప్రజలు వాంఛకలిగియున్నారనే విషయం మనకర్థమవుతుంది. మన సంస్కృతిలో చెప్పలేనంత తికమక తాండవమాడుతుంది. అసలు ఈ జీవితమంతా దేనిని గూర్చినది? మనము జీవించుటకు గల హేతువేమిటి? నేనీలోకంలో ఎందుకున్నాను? మరియు ప్రజలు అర్థమును మరియు ప్రాముఖ్యతను గుర్తించుటకు అన్నిటిని పరీక్షించి చూస్తున్నారు — అది ఉద్యోగములు లేక లైంగిక సంతృప్తి లేక మాదకద్రవ్యాలను అన్వేషించుట కావచ్చు. అనగా ప్రజలు వారు కోరుతున్న ఆనందాన్ని మరియు ఆహ్లాదాన్ని అనుభవించుటకు సకల విధాలైన సమావేశ స్థలాలు మరియు మార్గాలు అందుబాటులో ఉన్నాయనేది నా భావం. కాని మానవులమైన మనము మన సృష్టికర్తతో, మనలను సృజించినవానితో సరైన సంబంధం కలిగియుండుట మన మౌలిక అవసరమైయున్నదని సువార్త మనకు తెలియజేస్తుంది. దేవుడు తన కుమారుని, యేసు క్రీస్తును, మన పాపములకు ప్రాయశ్చిత్తము కలుగజేయుటకు, దేవుని ఉగ్రతను భరించుటకు, పంపాడని సువార్త చెబుతుంది. మన పాపములు క్షమింపబడులాగున, మనము ఆయనయందు నమ్మకము ఉంచినట్లయితే మన పాపముల విషయంలో మనము క్షమింపబడునట్లు, దేవుడు తన ప్రేమనుబట్టి ఆయన కుమారుని పంపించాడు. అటువంటి అనుభవాన్ని మనము అనుభవించినప్పుడు, ఇటువంటి క్షమాపణ కొరకు మనము యేసు క్రీస్తు నొద్దకు వచ్చినప్పుడు, చెప్పశక్యముకాని సమాధానాన్ని అనుభవించుచున్నామనే అనుభూతి, లోకంతో యుక్తమైన సంబంధం కలదను అవగాహన కలుగుతుంది, ఎందుకనగా నిజముగా అదే లోకంతో నుండు సరైన సంబంధం. మనము ఇందు నిమిత్తమే సృజింపబడినామని ఆకస్మికంగా అర్థమవుతుంది. మనము దేవునితో కూడా సరైన సంబంధం కలిగియుండుటకే సృజింపబడినాము. ఆ నిమిషంలో మనము ఈ విషయాన్ని గుర్తిస్తాము.

— డా. టామ్ స్క్రెయినర్

పాప క్షమాపణను గూర్చిన సిద్ధాంతమును మనము లోతుగా అన్వేషించాము గనుక, ఇప్పుడు విశ్వాస విషయికమైన సూత్రమును గూర్చి పరిశీలనచేయుటకు మనము సిద్ధంగా ఉన్నాము: శరీర పునరుత్థానము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# పునరుత్థానము

అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని ఈ మాటలు ఒకసారి గుర్తుచేసుకొనండి:

శరీర పునరుత్థానమును

నమ్ముచున్నాను."

విశ్వాస ప్రమాణము యేసు పునరుత్థానమును గూర్చి చెప్పడంలేదనే విషయాన్ని, ఈ సందర్భములోనే మనము స్పష్టం చేసుకోవాలి. యేసు మూడవ దినమున, చనిపోయినవారిలో నుండి తిరిగి లేచాడని విశ్వాస ప్రమాణము ఇంతకు మునుపు చెప్పినప్పుడే, ఆయన పునరుత్థానమును గూర్చి తెలిసిపోతున్నది. విశ్వాస ప్రమాణము, "శరీర పునరుత్థానము"ను గూర్చి సెలవిస్తున్నప్పుడు, అందులో సర్వసాధారణ పునరుత్థానము — క్రీస్తు మహిమలో తిరిగి వచ్చునప్పుడు జరిగే సకల ప్రజల పునరుత్థానము ఇమిడియున్నది.

సాధారణ శరీర పునరుత్థానము మనము మూడు భాగాలలో నేర్చుకుంటాము: మొదటిది, మన శరీరముల మరణముగా పరిణమించు శాపమును గూర్చి తెలుసుకుంటాము. రెండవది, క్రైస్తవ సువార్తమానము మన శరీరములకు జీవమును అనుగ్రహిస్తుందనే విషయాన్ని మనము వివరిస్తాము. మూడవది, చివరకు మన శరీరములు విమోచనను అనుభవించు విధానాన్ని తెలుసుకుంటాము. మన శరీరములు మరణించునట్లు చేయు శాపమును గూర్చి మొదట తెలుసుకుందాము.

## శాపము

ఇంతకు మునుపటి పాఠంలో మనము నేర్చుకొనినట్టు, దేవుడు మానవులను భౌతిక శరీరములు మరియు అభౌతికమైన జీవాత్మలు గలవారనిగా సృజించాడు. హెబ్రీ 4:12, మరియు 1 థెస్స 5:23 ఆధారంగా, మానవులలో ప్రతి ఒక్కరు జీవాత్మతో కూడా ఆత్మను కూడా కలిగియుంటారనే విషయాన్ని కొన్ని సాంప్రదాయాలు బలపరచాయి. కాని మన అస్తిత్వమంతటి అంతరంగములోని సమస్తమును, అభౌతికమైన కోణాలను సూచించడానికి ఈ రెండింటిలోని ఏదో ఒక పదము ప్రయోగింపబడినవి దాదాపు 200 వచనాలున్నాయి. గనుక, "జీవాత్మ" మరియు "ఆత్మ" అనే పదాలు రెండు కూడా మూలాధారమైన ఒకే వాస్తవమును సూచిస్తున్నాయనియు, మానవులలో ముఖ్యమైనవి కేవలము రెండే భాగాలు: శరీరము మరియు ఆత్మ, ఉన్నాయనియు అత్యధిక క్రైస్తవ సాంప్రదాయాలు అభిప్రాయపడ్డాయి.

మనము పాపములో పతనము కాకమునుపు, మన శరీరములు మరియు జీవాత్మలు పాపము మరియు దాని చెరుపుచేయు శక్తుల చేత ప్రభావితము కాలేదు. కాని ఆదాము మరియు హవ్వ పాపములో పతనమైనప్పుడు, పాపము వారి జీవాత్మలను మాత్రమే కాదు, కాని వారి శరీరములను సహితం దుర్నీతిమయం చేసింది. వారి శరీరములలోని ఇట్టి దుర్నీతి చివరకు వారి భౌతిక మరణముగా పరిణమించింది. ఆది 3:19లో, దేవుడు ఆదామునకిచ్చిన శాపము ఇలా ఉన్నది:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> నీవు నేలకు తిరిగి చేరువరకు నీ ముఖపు చెమట కార్చి ఆహారము తిందువు; ఏలయనగా నేలనుండి నీవు తీయబడితివి; నీవు మన్నే గనుక తిరిగి మన్నైపోదువని చెప్పెను (ఆది 3:19).

ఆదాము మరియు హవ్వ దేవునికి విరోధంగా పాపము చేసినప్పుడు, ఆయన వారిరువురిని శపించాడు. వారు మర్త్యులై యుండుట ఈ శాపంలో భాగమైయున్నది. ఎట్టకేలకు వారు మరణించి తిరిగి మన్నైపోదురు. సమస్త మానవులు ఆదాము మరియు హవ్వల సంతానమైనందు వలన, మనమందరమును ఇదే విధమైన చెరుపు చేత జన్మించియున్నాము. రోమా 5:12లో పౌలు ఇలా వ్రాస్తున్నాడు:

> ఇట్లుండగా ఒక మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను (రోమా 5:12).

పాపము ఆదాము మరియు హవ్వపై ఆత్మ సంబంధంగాను మరియు శారీరక సంబంధంగాను ప్రభావం చూపింది. మనము వారి స్వాభావిక సంతానమైనందు వలన, మనము కూడా అదే శాపమును భరిస్తున్నాము. మన ఆత్మలు ఆత్మసంబంధమైన మరణము అని బైబిలు వర్ణిస్తున్న స్థితిలో లోకంలోనికి వచ్చును. మనము దేవుని న్యాయవిమర్శ క్రింద ఉన్నాము, మరియు ఆయనను సంతోషపరచుటకుగల సమస్త సామర్థ్యమును కోల్పోయాము. ఈ విషయాన్ని మనము రోమా 5:12-19, మరియు రోమా 8:1-8లో చూడవచ్చు.

ఆదాము మరియు హవ్వ వలెనే, మన శరీరములు కూడా పాపము చేత దుర్నీతిమయమయ్యాయి. ఈ దుర్నీతి శారీరక సంబంధమైన కష్టము, రోగము, చివరకు మరణముగా పరిణమిస్తుంది. ఈ విషయమై పౌలు రోమా 6:12-19, రోమా 7:4-25లో వివరిస్తున్నాడు. పాపము మనమేమైయున్నామో దానంతటిని అనగా మన సమస్త ఉనికిని, శరీరము మరియు జీవాత్మను దుర్నీతిమయం చేస్తుంది. కాని క్రీస్తునందలి రక్షణ మన జీవాత్మలను మరియు శరీరములను విమోచించుననేది దేవుని ఆశ్చర్యకరమైన వాగ్దానమైయున్నది.

> క్రైస్తవులు మరణమును ఎన్నడైనను సాధారణమైన విషయంగా చూడకూడదు. ఈ విషయమును గూర్చి మనము తరచుగా మాటలాడుకుంటాము లేదా ఇటువంటి అభిప్రాయాన్ని తెలియజేస్తుంటాము. కొన్ని పర్యాయాలు భూస్థాపన సందర్భంలో ఎవరో ఒకరు, "అది సరే, కాని వారు సుదీర్ఘ కాలము మంచి జీవితం జీవించారు" అని చెప్పవచ్చు. ఒక చిన్న బిడ్డ మరణించినప్పుడు లేదా 20-30 సంవత్సరాల వయస్సు గలవారు చనిపోయినప్పుడు మాత్రమే మనము, "అయ్యో, ఎంత ఘోరం జరిగింది" అని అంటాము. లేదు, మానవ మరణమును గూర్చి ఇది నిజముగా సరైన క్రైస్తవ దృక్పథం కాదు. మానవ మరణమును గూర్చిన క్రైస్తవ దృష్టికోణం, అందరి మరణమును అసాధారణమైన విషయంగా దృష్టిస్తుంది. మనము ఆది నుండి నిరంతరము జీవించడానికే సృజింపబడితిమి. ఇది ఎలా సాధ్యం అని

> నీవనుకొనవచ్చు, కాని సృష్టి క్రమమును గూర్చిన ఉదంతములో దేవుడు ఏడవ దినాన విశ్రమించాడు. ఆయన తాను సృష్టించిన సృష్టితో సంపూర్ణంగా ఆనందానుభూతి చెందును. అప్పుడు మనము ఆయన మహిమ కొరకు జీవిస్తూ, సృష్టి ఆదేశాన్ని అమలుచేస్తుంటాము. మనము మరణించడానికి కూడా చేయబడలేదు. కాని దానికి బదులుగా, పాపము వలన జీతము, పాపము ఈ లోకంలోనికి ప్రవేశించుట, ఆదికాండము 3వ అధ్యాయం, పాపము వలన వచ్చు జీతం, ఆదికాండము 2వ అధ్యాయంలో చెప్పబడినట్టుగా, మరణమని అపొస్తలుడైన పౌలు చెబుతున్నాడు. మరణము భౌతికమైనది; మరణము ఆత్మసంబంధమైనది కూడా.
>
> — డా. స్టీఫెన్ వెల్లమ్

ఒక విధంగా చూస్తే, భౌతిక మరణం విశ్వాసులకు ఒక ఆశీర్వదమే ఎందుకనగా మనము నేరుగా క్రీస్తు సన్నిధానము లోనికి కొనిపోబడుదుము. కాని ఎక్కువగా ప్రాథమికమైన అవగాహన చొప్పున చూస్తే, భౌతిక మరణం విషాదాంతమే. ఇది సర్వ లోకంలోని సమస్త ప్రజల అనుభవమైయున్నది, కాని అది భయంకరంగా అసాధారణమైనదై యున్నది. దేవుడు మానవాళిని మరణం కొరకు సృజించలేదు; మనము జీవించవలెననియే ఆయన మనలను సృజించాడు. మరియు క్రీస్తు తిరిగి వచ్చి మన దేహములను విమోచించు వరకు మన రక్షణ పూర్తి కాదు.

మన శరీరములకు మరణముగా పరిణమించు శాపమును గూర్చి తెలుసుకున్నాము, గనుక మన పునరుత్థానమును ధ్రువీకరించు సువార్త కోణాలను ఇప్పుడు చూద్దాము.

## సువార్త

వారు నిత్యత్వమును పరలోకంలో శరీరం నుంచి వేరుచేయబడిన ఆత్మలుగా గడుపుదురని నమ్మే క్రైస్తవులు మనలో ఎంత మందికి తెలుసు? చాలా మంది తెలిసియుంటారు. అది ఏదో అసాధారణమైన విషయంగా నున్నట్టు అనిపించేది, మృతుల పునరుత్థానమును గూర్చిన సిద్ధాంతము కొన్ని ఆధునిక సంఘాలలో దాదాపు పూర్తిగా తెలియదు. మన మానవ దేహముల ప్రాముఖ్యతను క్రైస్తవులు తరచుగా అర్థం చేసికొనకపోవుట ఇందుకు ఒక కారణమైయున్నది. కాని మన ఆత్మలు మాత్రమే కాదు, కాని మన దేహములు కూడా, క్రీస్తు వచ్చినప్పుడు మహిమపరచబడుననే సువర్తమానమును లేఖనము సుస్పష్టంగా బోధిస్తుంది.

శరీర పునరుత్థానము సువార్తలో భాగామైయున్నదనే అభిప్రాయాన్ని మనము మూడు విషయాలను పరిగణిస్తూ అన్వేషిద్దాము. మొదటిది, ఈ సిద్ధాంతమునకు సంబంధించిన పాత నిబంధన నేపథ్యాన్ని పేర్కొంటాము. రెండవది, క్రొత్త నిబంధనలో ఈ విషయం స్పష్టంగా ప్రచురము చేయబడిందని చూస్తాము. ఇక మూడవది, విశ్వాసుల పునరుత్థానము మరియు యేసు పునరుత్థానము మధ్య గల సంబంధమును గూర్చి చెప్పుకుంటాము. పాత నిబంధనతో మొదలుపెడదాము, రండి.

## పాత నిబంధన

ఆధునిక క్రైస్తవులలో అనేక మందికి ఈ విషయం తెలియదు, కాని శుభ వర్తమానము అని అర్థమిచ్చే "సువార్త" అనే పదం, వాస్తవానికి పాత నిబంధనలో నుంచే వెలికి వస్తుంది. ప్రత్యేకించి, దీనిని మనము యెషయా 52:7, యెషయా 61:1, మరియు నహూము 1:15లో చూడగలము. ఉదాహరణకు, యెషయా 52:7ను గమనించండి:

> సువార్త ప్రకటించుచు సమాధానము చాటించుచు సువర్తమానము ప్రకటించుచు రక్షణ సమాచారము ప్రచురించువాని పాదములు, "నీ దేవుడు ఏలుచున్నాడని" సీయోనుతో చెప్పుచున్న వాని పాదములు పర్వతములమీద ఎంతో సుందరములై యున్నవి (యెషయా 52:7).

పాత నిబంధనలో, ఆయన తన మరియు తన ప్రజల శత్రువులను ఓడించుట ద్వారా దేవుడు తన ప్రజలను రక్షించుననేది "సువర్తమానము" లేదా "సువార్త" అయ్యుండినది. పరిమితమైన అవగాహన చొప్పున, దేవుడు తన ప్రజలను వారి ఇహలోక శత్రువుల హింసాత్మక పీడన నుంచి కాపాడి సంరక్షించుననేది సువర్తమానమై యుండినది. కాని, విశాలమైన అవగాహన చొప్పున, ఆదాము మరియు హవ్వలు పాపములో పతనమైన దాని ఫలితంగా సంక్రమించిన సకల శాపములను దేవుడు రద్దుచేయుననేది సువర్తమానమై యుండినది. ఆయన తన మహిమాన్వితమైన పరలోకపు పరిపాలనను భూమియందంతటను విస్తరింపజేస్తాడు, మరియు చివరికి ఆయనయందు విశ్వాసముంచిన ప్రతి ఒక్కరిని ఆశీర్వదిస్తాడు.

సహజంగానే, పాత నిబంధనలో దేవుడు సమకూర్చిన రక్షణ క్రీస్తు యొక్క భవిష్యత్ విషయంపై ఆధారపడి యుండినది. పాపము నిమిత్తమై మరణించడానికి క్రీస్తు అప్పటికి ఇంకను రానప్పటికిని, ఆయన తన ప్రజల పక్షముగా మరణించునని ఆయన అదివరకే వాగ్దానం చేశాడు. వారి రక్షణను పదిలపరచడానికి ఈ వాగ్దానం చాలినదయ్యింది. వాస్తవానికి, పాత నిబంధనలోని రక్షణను గూర్చిన ప్రతి నిరీక్షణ క్రీస్తునే మరియు చివరకు ఆయన నెరవేర్చు విషయాన్నే సూచించినది.

పాత నిబంధన బల్యర్పణలను హెబ్రీ 10:1-5 వర్ణిస్తున్న తీరును గమనించండి:

> ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల ఛాయగలదియే గాని ఆ వస్తువుల నిజస్వరూపము గలదికాదు . . . ఏలయనగా ఎడ్లయొక్కయు మేకలయొక్కయు రక్తము పాపములను తీసివేయుట అసాధ్యము. కాబట్టి ఆయన ఈ లోకమందు ప్రవేశించునప్పుడు ఈలాగు చెప్పుచున్నాడు: "బలియు అర్పణయు నీవు కోరలేదుగాని నాకొక శరీరమును అమర్చితివి" (హెబ్రీ 10:1-5).

పాత నిబంధన బల్యర్పణలు, కేవలము క్రీస్తునందు అటుతరువాత నెరవేరిన వాస్తవము యొక్క ఛాయలై యుండినవని హెబ్రీ పత్రిక రచయిత సూచిస్తున్నాడు. జంతువుల బల్యర్పణలు ఎన్నడును పరిపూర్ణంగా పాపప్రాయశ్చిత్తము కలుగజేయనేరవు ఎందుకనగా మానవుల పాపము మానవ మరణము చేత శిక్షింపబడవలెనని దేవుడు కోరాడు. కాని అవి యేసును సూచింపవచ్చు అంతేగాక సూచించాయి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

కూడా, ఏలయనగా సంపూర్ణంగా మానవీయమైనదై యుండిన ఆయన మరణము పాపప్రాయశ్చిత్తార్థమై సంపూర్ణంగా చాలినదై మరియు కార్యసార్థకమైనదై యుండినది.

పాత నిబంధనలోని సువార్త యొక్క భాగముగా, దేవుడు మరణించిన మానవులందరిని మృతులలో నుంచి లేపి, వారి వారి క్రియల చొప్పున వారికి తీర్పు తీర్చే ఒక రోజు వస్తుందని దేవుని ప్రజలు బోధింపబడ్డారు. దేవునియందు విశ్వాసముంచి, నీతిమంతముగా జీవించినవారు, నిత్యత్వముగా ఆశీర్వదింపబడుదురు. కాని దేవునికి విరోధంగా తిరుగుబాటు చేసినవారికి బ్రతికినంత కాలం ఉండే భవిష్యత్ శిక్ష విధింపబడుతుంది. ఈ రెండు విధములైన పర్యవసానములు శరీర రీతిగా నిరంతరము కొనసాగుచుండును. ఈ సంఘటనను క్రైస్తవ దేవశాస్త్ర పండితులు సామాన్యంగా అంత్య తీర్పు అని సూచిస్తారు.

మనము ఇంతకు ముందు పాఠంలో నేర్చుకున్నట్టుగా, అంత్య తీర్పును అపొస్తలుల విశ్వాస ప్రమాణము ఈ విధంగా సూచిస్తుంది:

> సజీవులకును మృతులకును తీర్పు తీర్చుటకు అక్కడ నుండి ఆయన వచ్చును.

అంత్య తీర్పులో శారీరక పునరుత్థానము ఇమిడి యుండునను అభిప్రాయమును గూర్చిన అతి స్పష్టమైన ప్రకటన బహుశా దానియేలు 12వ అధ్యాయంలో చూడనగును, అచ్చట భవిష్యత్తులో దేవుడు తన ప్రజలను హింసాత్మకమైన పీడన నుంచి విడిపిస్తాడనే విషయాన్ని దేవదూత సంబంధమైన వార్తాహరుడు దానియేలుకు బయలుపరచాడు.

దానియేలుకు తెలియజేయబడిన విషయం, దాని 12:1-2లో ఇలా వ్రాయబడియున్నది:

> ఆ కాలమందు . . . నీ జనులలో గ్రంథమునందు దాఖలైనవారెవరో వారు తప్పించుకొందురు. మరియు సమాధులలో నిద్రించు అనేకులు మేలుకొనెదరు: కొందరు నిత్యజీవము అనుభ వించుటకును, కొందరు నిందపాలగుటకును నిత్యముగా హేయులగుటకును మేలుకొందురు (దాని 12:1-2).

సమాధులలో నిద్రించు వారిని గూర్చి దానియేలు మాట్లాడుచు, ఆయన శరీర పునరుత్థానమును నిర్దిష్టంగా ప్రస్తావించాడు. జీవాత్మలు సమాధులలో నిద్రించవు; శరీరములు నిద్రిస్తాయి. అంత్య దిన న్యాయవిమర్శ సమయంలో లేపబడేది ఈ శరీరములే.

సర్వసాధారణ పునరుత్థానము కలిసియుండు న్యాయవిమర్శ దినమును గూర్చి ప్రవక్తయైన యెషయా కూడా తెలియజేసాడు. యెషయా 26:19-21లో ఆయన ఏమని రచించాడో గమనించండి:

> మృతులైన నీవారు బ్రదుకుదురు నావారి శవములు సజీవములగును మంటిలో పడియున్నవారలారా, మేల్కొని ఉత్సహించుడి . . . భూమి తనలోని ప్రేతలను సజీవులనుగా చేయును. . . ఇదిగో వారి దోషమునుబట్టి భూనివాసు లను శిక్షించుటకు యెహోవా తన నివాసములోనుండి వెడలి వచ్చు చున్నాడు . . . (యెషయా 26:19-21).

మరొక పర్యాయం, మృతులైనవారు, సమాధులలో నిద్రించువారు, వారి సమాధులలో నుంచి, సమాధి వారికి జన్మనిస్తున్నదన్నట్టుగా, నూతన జీవముగలవారై లేతురని మనము గమనిస్తున్నాము. భునివాసులను వారి పాపములనుబట్టి శిక్షించుటకు ప్రభువు వచ్చునప్పుడు, న్యాయవిమర్శ సందర్భములో ఇది సంభవిస్తుంది.

మృతుల పునరుత్థానమును గూర్చిన సిద్ధాంతము, అంత్య తీర్పు మరియు ప్రతిఫలం సందర్భంలో, పాతాళములో నుంచి విడిపింపబడుటను తెలియజెప్పు యింకా అనేక పాత నిబంధన వాక్యభాగాలలో ధ్వనిస్తుంది, ఉదాహరణకు, కీర్తనలు 49:7-15, కీర్తనలు 73:24-28. యోబు 19:25-27లో, భూమి మీద నిలుచుటకై ప్రభువు వచ్చు దినాన — తీర్పు దినాన — దేవుని చూడటానికి అతడు తిరిగి లేపబడుననే తన నమ్మకమును యోబు ఎంతో ఆత్మవిశ్వాసంతో అభివ్యక్తం చేస్తున్నాడు.

> భవిష్యత్ పునరుత్థానము మరియు న్యాయవిమర్శను గూర్చిన వివరము క్రొత్త నిబంధనలో ఉన్నంత స్పష్టంగా పాత నిబంధనలో లేదు. కాని భవిష్యత్తులో ఇది సంభవించునని చెప్పడానికి గల సూచనలు నిశ్చయంగా పాత నిబంధనలో ఉన్నాయి. ఉదాహరణకు, మృతులైనవారు జీవించే, వారు సమాధులలో నుంచి బయటకు వచ్చే ఒకానొక కాలమును గూర్చి యెషయా భక్తుడు చెబుతున్నాడు. ఇదే విధంగా మృతులు తిరిగి లేచు కాలము, నీతిమంతులు మరియు దుర్మార్గులు అంత్య తీర్పును ఎదుర్కొనుటను గూర్చి ప్రవక్తయైన దానియేలు కూడా చెబుతున్నాడు. కాబట్టి ఇది కనీసం అందరిలో కాకపోయినా, కొందరు యూదులలో, పుట్టుకొని వచ్చిన ఏదో ఒక విషయమైయున్నది, ఒక నమ్మకమైయున్నది. యేసు కాలములోని పరిసయ్యులు పునరుత్థానమును నమ్మేవారు. సద్దూకయ్యులు నమ్మేవారు కాదు. కాని పునరుత్థానమనేది ఏదైనా ఉన్నదా అని ఆరాతీయడానికి సద్దూకయ్యులు ఆయన యొద్దకు వచ్చి ఆయనను అడిగినప్పుడు, అదొక హాస్యాస్పదమైన విషయమై యున్నదన్నట్టు చేయడానికి ఆయనను యుక్తిగా ప్రశ్నించినప్పుడు, యేసు తానే, దేవుడు ఈ విధంగా చెప్పిన లేఖన భాగమును ఉల్లేఖించి చెప్పాడు: "నేను అబ్రాహాము దేవుడను, ఇస్సాకు దేవుడను, మరియు యాకోబు దేవుడను." మరలా యేసు అంటాడు, "దేవుడు సజీవులకే గాని, మృతులైనవారికి దేవుడు కాడు." కాబట్టి, దేవుడు ఒకరితో ఒక సంబంధమును, నిబంధన సహితమైన సంబంధమును నెలకొల్పినప్పుడు, అది వాస్తవంగా ఆ వ్యక్తితో దేవుని వ్యక్తిగత సంబంధమై యుంటుంది మరియు అబ్రాహాము సమాధిలోనే నిద్రించనైయున్నట్లయితే, ఇక ఎప్పటికీ మరలా లేవనట్లయితే, దేవుడు అబ్రాహాముతో నిరంతరమైన నిబంధన సంబంధముగలవాడై యున్నాడని చెప్పడంలో అర్థముండదు. గనుక, సహజంగానే, క్రొత్త నిబంధన, పునరుత్థాన సిద్ధాంతమునకు తిరుగులేనిదిగా కట్టుబడినదై యున్నదని అర్థం. మరియు సహజంగానే యేసు పునరుత్థానము దీనికి కడపటి ముద్ర వేస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

డా. జాన్ ఫ్రేమ్

సర్వసాధారణమైన పునరుత్థానము పాత నిబంధనలోని సువార్తలో భాగమైయుండినదని తెలుసుకున్న తరువాత, ఈ విషయం క్రొత్త నిబంధనలోని సువార్తలో కూడా భాగమైయున్నదనే వాస్తవమును ఇప్పుడు చూద్దాము.

## క్రొత్త నిబంధన

పాత నిబంధన ప్రచురము చేయు సువార్తకును, క్రొత్త నిబంధన ప్రచురము చేయు సువార్తకును మధ్య గల గొప్ప వ్యత్యాసమేమనగా, క్రొత్త నిబంధనలో, చివరకు విమోచకుడు అరుదెంచాడు. నజరేతువాడైన యేసుగా, చివరకు చరిత్రలో ఆయన బయలుపరచబడినాడు. ఇప్పుడు దేవుడు తన కుమారుడు, యేసు ద్వారా ఏలుబడి చేయుచుండెను. ఇందు చేతనే యేసు, ప్రభువైయున్నాడని, పరిపాలిస్తున్న రాజు ఆయనే అని అర్థమిచ్చు విషయాన్ని, క్రొత్త నిబంధన ఇంత తరచుగా నొక్కి వక్కాణిస్తుంటుంది. ఈ సత్యమును మనము లూకా 2:11, అపొ 2:36, రోమా 10:9, మరియు 1 కొరింథీ 12:3లోను చూడగలము.

> రక్షణ, పాత నిబంధనలోనైతేనేమి, క్రొత్త నిబంధనలోనైతేనేమి ఒకే విధంగా ప్రాప్తిస్తుంది, అది దేవుని సమకూర్పును గూర్చిన వాగ్దానములో గల విశ్వాసము చేతనే. విశ్వాస విషయంలో, పాత నిబంధనలోని విశ్వాసమునకును మరియు క్రొత్త నిబంధనలోని విశ్వాసమునకును గల తేడా, దేవుని యెడల నుండు విశ్వాసమును గూర్చినది కాదు, కాని ఇయ్యబడిన వాగ్దానములో గల నిర్దిష్టతకు సంబంధించినదైయున్నది. పాత నిబంధనలోని విశ్వాసము, ప్రాథమికంగా ఇంకా నెరవేర్చబడనైయున్న వాగ్దానము కొరకు కనిపెట్టుకొని ఎదురుచూచుటను గూర్చినదైయున్నది. క్రొత్త నిబంధనలోని విశ్వాసము, గతకాలమందు సిలువలో నెరవేరిన వాగ్దానమును గూర్చి వెనుదిరిగి చూచుట గూర్చినదైయున్నది. గనుక ఈ రెండింటిలో కూడా ఆయన ఏర్పాటుచేసే మనము చేయజాలనిదైన సమకూర్పు కొరకు దేవుని వైపు చూచు విశ్వాసము ఇమిడి యున్నది.
>
> — డా. రాబర్ట్ జి. లిస్టర్

యేసులో, పాత నిబంధనలోని రక్షణను గూర్చిన వాగ్దానములన్నియు నెరవేరుచుండినవి. హెబ్రీ 10:1-5లో మనము గమనించినట్టుగా, ఆయన మరణము పాత నిబంధన బల్యర్పణలు సూచించుచుండిన వాస్తవికతయై యున్నది. పాత నిబంధన పితామహులకు చేయబడిన వాగ్దానములను యేసు యొక్క సువార్త నెరవేర్చుచున్నదని పౌలు, రోమా 15:8-13, మరియు గలతీ 3:16లోను బోధిస్తున్నాడు. ఈ విధంగాను మరియు ఇంకా అనేక విధాలుగాను, పాత నిబంధన సువార్తను — విశ్వాసము ద్వారా కృప చేతనే ఆయన ప్రజలకు కలుగు రక్షణను తెచ్చుటకు దైవికమైన రాజు చివరకు ఏతెంచాడను సువార్తను — క్రొత్త నిబంధన ధ్రువీకరిస్తుంది.

సర్వసాధారణమైన పునరుత్థానము కడపటి న్యాయవిమర్శలో జరుగునని యేసు బోధించాడు. ఉదాహరణకు, మత్తయి 22:23-32 మరియు లూకా 20:27-38లో, సద్దూకయ్యులు సర్వసాధారణమైన పునరుత్థానమును నమ్మకపోవడము తప్పని యేసు నిరూపించాడు. లూకా 14:13-14లో, విశ్వాసులు పునరుత్థానమందు వారికియ్యబడు ప్రతి ఫలము ఆధారంగా సత్క్రియలు చేయవలెనని ఆయన వారిని ప్రోత్సహించాడు. యోహాను 11:24-26లో, మార్తతో, లాజరు సహోదరితో సంభాషిస్తూ, ఆయన ఈ సిద్ధాంతమును రూఢిపరచాడు. లూకా 20:37-38లో యేసు యేమని సెలవిస్తున్నాడో వినండి:

> **పొదనుగురించిన భాగములో . . . మృతులు లేతురని మోషే సూచించెను (లూకా 20:37-38).**

ఇక్కడ, సర్వసాధారణమైన పునరుత్థానమును గూర్చి పాత నిబంధనలో ఇదివరకే బయలుపరచబడింది అనే విషయాన్ని యేసు ఉద్ఘాటిస్తున్నాడు. ఇదే అభిప్రాయం మిగిలిన క్రొత్త నిబంధన యందంతటను నిశ్చయపరచబడింది. దురదృష్టవశాత్తు, సంఘములోని అనేక శాఖలలో, మృతుల పునరుత్థానమును గూర్చిన అంశము ఆశింపబడినంతగా పట్టించుకొనబడదు. మనము నిత్యత్వమంతటిలోను శరీరముల నుంచి వేరుచేయబడిన ఆత్మలముగా నిలిచియుందుమని అనేక మంది క్రైస్తవులు నమ్ముదురు. కాని హెబ్రీ 6:1-2లో, మృతుల పునరుత్థానము క్రైస్తవ విశ్వాసమును గూర్చిన మౌలిక సిద్ధాంతములలో ఒకటైయున్నదని వర్ణింపబడియున్నది. హెబ్రీ 11:35లో, సత్క్రియలు చేయుటకు విశ్వాసుల పునరుత్థానమే ప్రోత్సాహకమైయున్నదని చెప్పబడుతుంది. వాస్తవానికి, క్రైస్తవులు పునరుత్థానమును గూర్చిన పాత నిబంధనలోని వాగ్దానములను నమ్మారనే విషయాన్ని అపొస్తలులు క్రమము తప్పక సూచించారు. ఉదాహరణకు, పేతురు యోహానులు ఈ విషయాన్ని అపొ 4:1-2లో సూచించారు. పౌలు, అపొ 23:6-8 మరియు అపొ 24:14-21లో సూచించాడు. ఉదాహరణకు, పౌలు తన పరిచర్యను ప్రతిరక్షించుకొనుచున్న తీరును అపొ 24:14-15లో మనము గమనించవచ్చు:

> **ధర్మశాస్త్రమందును ప్రవక్తల గ్రంథములయందును వ్రాయబడియున్నవన్నియు నమ్మి, నీతిమంతులకును అనీతిమంతులకును పునరుత్థానము కలుగబోవుచున్నదని వీరు నిరీక్షించుచున్నట్టు నేనుకూడ దేవునియందు నిరీక్షణయుంచి, వారు మతభేదమని పేరుపెట్టు ఈ మార్గముచొప్పున నా పితరుల దేవునిని సేవించుచున్నానని తమరియెదుట ఒప్పుకొనుచున్నాను (అపొ 24:14-15).**

ఇక్కడ, కడపటి న్యాయవిమర్శలో నెరవేరు సర్వసాధారణమైన పునరుత్థానములో గల క్రైస్తవ నిరీక్షణ సరిగ్గా యూదుల నిరీక్షణ వంటిదే అయ్యుండినదని పౌలు స్పష్టం చేశాడు. ఈ పునరుత్థానము క్రీస్తు ద్వారా నెరవేరుననిక్రైస్తవులు నమ్మారనేది వ్యత్యాసమై యున్నది.

దేవుని రక్షణ ప్రణాళిక ఎల్లప్పుడు ఒకటే అయ్యుండినదని మనము అర్థం చేసికొనడం ముఖ్యం. ప్రాచీన ఇశ్రాయేలీయులు రక్షింపబడుటకు ఒక విధానం, మనము రక్షింపబడుటకు మరొక విధానాన్ని ఆయన నియమించలేదు. యూదులు రక్షింపబడుటకు ఒక విధానం, అన్యజనులు రక్షింపబడుటకు మరొక విధానాన్ని ఆయన నియమించలేదు. వాటి బోధలలో, పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన

సమైక్యతగలవైయున్నవి. క్రైస్తవులు పాత నిబంధనను వారి జీవితాలకు ప్రయోజనపడు దేవుని వాక్యంగా పదిలపరచుకొనుటకు గల కారణాలలో ఇదొక భాగమైయున్నది. దేవుని జనులు ఎల్లప్పుడు విశ్వాసము ద్వారా, కృపచేతనే, క్రీస్తునందు రక్షింపబడిరి. దేవుడు విశ్వసనీయులైన తన ప్రజల నిమిత్తము ఎల్లప్పుడు సమకూర్చిన కనికరము మరియు విమోచనమును గూర్చిన సుదీర్ఘ చరిత్రలో క్రైస్తవులు భాగమైయున్నారు. మరియు బైబిలంతయు — రెండు నిబంధనలు కలుపుకొని — ఆశ్చర్యకరమైన ఈ సత్యమును మనకు బోధిస్తుంది.

పాత మరియు క్రొత్త నిబంధనలలో, మృతుల పునరుత్థానముండుననే సువర్తమానము సువార్తలో కలిసియుండినదనే విషయాన్ని మనము నేర్చుకున్నాము గనుక, విశ్వాసుల పునరుత్థానమునకు మరియు యేసు పునరుత్థానమునకు మధ్య గల సంబంధమును గూర్చి ఇప్పుడు తెలుసుకుందాము.

## యేసు పునరుత్థానము

యేసు పునరుత్థానమునకు మరియు విశ్వాసుల పునరుత్థానమునకు మధ్య అతి ముఖ్యమైన అనుసంధానములు కనీసం రెండు ఉన్నాయని క్రొత్త నిబంధన బోధిస్తుంది. మొదటిది, మనము నిర్దిష్టంగా ధన్యకరమైన జీవితమునకు పునరుత్థానులమవుదుము ఎందుకనగా మనము యేసుతో కూడా ఆయన పునరుత్థానమునందు ఏకమైయున్నాము. రోమా 6:4-5లో పౌలు ఇలా వ్రాస్తున్నాడు:

> కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యముగలవారమై యుందుము (రోమా 6:4-5).

విశ్వాసము ద్వారా, బాప్తిస్మము మనలను క్రీస్తు మరణములో ఏకము చేస్తుందనియు, తత్ఫలితంగా మనము పాపము చేయుట వలన ఋణపడియుండు ఋణము చెల్లింపబడుతుందనియు పౌలు బోధించాడు. కాని అది మనలను ఆయన పునరుత్థానములో కూడా ఏకము చేస్తుంది, తత్ఫలితంగా మన ఆత్మలు ప్రస్తుత జీవితంలో పునరుజ్జీవింపజేయబడును, మరియు భవిష్యత్తు కాలములో మన భౌతిక శరీరములు పునరుత్థానమొందును. యేసు పునరుత్థానములో మనము ఏకమగుటను గూర్చి 1 కొరింథీ 15:21-22, ఫిలిప్పీ 3:10-12, మరియు కొలొ 2:12లో పేర్కొనబడియున్నది.

మనము యేసుతో కూడా పునరుత్థానములో ఏకమయ్యామను వాస్తవము ఫలితంగా, మన సొంత పునరుత్థానమునకు హామీ ప్రాప్తిస్తుంది. 1 కొరింథీ 15:20-23లో పౌలు ఏమి వ్రాసాడో ఒకసారి చూద్దాము:

> ఇప్పుడైతే నిద్రించినవారిలో ప్రథమఫలముగా క్రీస్తు మృతులలోనుండి లేపబడియున్నాడు. మనుష్యుని ద్వారా మరణము వచ్చెను గనుక మనుష్యుని ద్వారానే మృతుల పునరుత్థానమును కలిగెను. ఆదామునందు అందరు ఏలాగు

> **మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు. ప్రతివాడును తన తన వరుసలోనే బ్రదికింపబడును; ప్రథమ ఫలము క్రీస్తు; తరువాత క్రీస్తు వచ్చినపుడు ఆయనవారు బ్రదికింపబడుదురు (1 కొరింథీ 15:20-23).**

ఇక్కడ, పౌలు యేసు పునరుత్థానమును ఆయనకు చెందినవారందరికి సంబంధించిన కోతలోని ప్రథమ ఫలముగా సూచిస్తున్నాడు.

పాత నిబంధనలో, ఇశ్రాయేలీయులు తమ కోతలోని ప్రథమ ఫలములను ఆయన యొద్దకు తీసికొని రావలెనని దేవుడు కోరాడు. ఉదాహరణకు, లేవీయ 23:17లో ఈ విషయాన్ని చూడవచ్చు. ఈ ప్రథమ ఫలములు కోత అంతటిలోని తొలి భాగమైయుండెను, అవి కోత మొత్తమునకు ప్రతినిధులై యుండినవి. అవి ఒక విధమైన హామీయై యుండినవి — కోతలోని తొలి భాగమును దేవునికిచ్చుట ద్వారా, ఇశ్రాయేలీయులు మిగిలిన కోత అంతటిని వారే పొందుదురను విశ్వాసమును వ్యక్తం చేశారు. యేసు పునరుత్థానమును మనకు అనుగ్రహించడం ద్వారా, అదే విధంగా ఆయన మనలను లేపునని దేవుడు తన సంపూర్తి తాత్పర్యమును ప్రదర్శించాడు. కాబట్టి, విశ్వాసులముగా, దేవుడు క్రీస్తు పునరుత్థానము ద్వారా మనలను ఆ దినము కోసం ముద్రించాడనే విషయాన్ని తెలుసుకొని, మనము మన సొంత పునరుత్థానమును గూర్చి గొప్ప ఆత్మవిశ్వాసం కలిగియుండవచ్చు.

శరీర పునరుత్థానమును గూర్చి మనమింత వరకు చేసిన అధ్యయనంలో, మన శరీరముల చావుకు కారణమగు శాపమును గూర్చి, మరియు మన శరీరములకు జీవమునొసగు సువార్తను గూర్చి తెలుసుకున్నాము. ఇప్పుడు, మన దేహములు వాస్తవముగా అనుభవించు విమోచనమును గూర్చి నేర్చుకొనుటకు మనము సిద్ధంగా ఉన్నాము.

## విమోచనము

మన శరీరముల విమోచనమును గూర్చిన మూడు దశలను యోచించుదాము: మొదటిది, విశ్వాసులు ఈ లోకంలో జీవించు వర్తమాన కాలంలో అనుభవించు విషయాలు. రెండవది, మన భౌతిక మరణముతో మొదలయ్యే మన శరీరముల మధ్యంతర స్థితి. ఇక మూడవది, క్రీస్తు తిరిగి వచ్చునప్పుడు మొదలయ్యేది, పునరుత్థాన నూతన జీవము. మన వర్తమాన కాల జీవితముతో మొదలుపెడదాము.

### వర్తమానకాల జీవితము

అంత్య దినాన సంభవించు మన పునరుత్థానము సందర్భములో, క్రైస్తవులు సామాన్యంగా మన శరీరముల పునరుత్థానమును గూర్చి మాటలాడుకున్నప్పటికిని, వాస్తవానికి మన శరీరముల రక్షణ, మనము నూతనంగా క్రీస్తునంగీకరించిన విశ్వాసులమైనప్పుడు, పరిశుద్ధాత్మ మనలో అంతర్గతంగా నివసించుటతో మొదలవుతుందనేది బైబిలు బోధయైయున్నది. ఉదాహరణకు, ఈ అంతర్గత నివాసమును గూర్చి రోమా 8:9-11లో పేర్కొనబడియున్నది. ఇది మన తక్షణ శరీర పునరుత్థానముగా ఫలించనప్పటికిని, ఎఫెసీ 1:13, 14లో పౌలు బోధిస్తున్నట్టుగా, భవిష్యత్తులోని మన శరీరముల సంపూర్ణ విమోచనమును గూర్చిన హామీతో మనలను ముద్రిస్తుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మన జీవితములయందంతటను అంతర్గతంగా నివాసముండు పరిశుద్ధాత్మచేత మన శరీరములు, మరి ముఖ్యంగా పరిశుద్ధపరచబడుట అనే ప్రక్రియ చేత, ప్రయోజనము పొందుతూనే ఉంటాయి. మన శరీరములు పరిశుద్ధపరచబడుట, మన జీవాత్మలు పరిశుద్ధపరచబడుట వంటిదే. పరిశుద్ధాత్మ మనలను దేవుని కొరకు ప్రత్యేకించి పవిత్రపరుస్తాడు. మనము మన శరీరములతో చేయు పాపములను క్షమించు రీతినే, ఆయన మనలను మన జీవితకాలమందంతటను పరిశుద్ధపరచుచునే యుండును, మరియు దేవునికి మహిమ కలుగజేయు విధానములలో మనము మన శరీరములను ఉపయోగించునట్లు రూఢిపరచును. ఆదర్శవంతంగా, రోమా 12:1లో మనము చదువుతున్నట్టు, మనము మన శరీరములను దేవునికి సజీవ యాగములుగా సమర్పించుకుంటూ, పౌలు 1 కొరింథీ 6:20లో బోధించినట్టుగా, ఇది మనము మన శరీరములతో దేవుని ఘనపరచుచున్నవారలనుగా చేస్తుంది.

## మధ్యంతర స్థితి

వర్తమాన కాల జీవితములో విశ్వాసులమైన మన శరీరముల విమోచనము మొదలైన తరువాత, ఇట్టి ప్రక్రియ మన భౌతిక మరణములో కొనసాగుచుండును.

మనము మరణించినప్పుడు, మన శరీరములు మన జీవాత్మల నుంచి తాత్కాలికంగా వేరుపరచబడును. ఈ దశ తరచుగా మధ్యంతర స్థితి — ఇప్పుడు భూమి మీద మనము జీవించు జీవితములకును, పునరుత్థానమందు జీవించనైయున్న జీవితములకును మధ్య గల స్థితి — అని పిలువబడుతుంది. మధ్యంతర స్థితిలో, మన జీవాత్మలు పరలోకమందు క్రీస్తుతో కూడా నివసించును. మత్తయి 17:3 మరియు 2 కొరింథీ 5:6-8లో లేఖనము ఈ విషయాన్ని వివరిస్తుంది.

కాని మన జీవాత్మలు పరలోకమందుండగా, మన శరీరములు భూమి మీద నిలిచియుండును. మన శరీరములు యింకను పాపము చేత దుర్నీతిమయమై ఉన్నాయి, ఈ విషయం మన శరీరములు క్షయమగుననే వాస్తవాన్నిబట్టి రుజువవుతుంది. కాని వాటిని దుర్నీతిమయం చేయు పాపము మనము ఇక మీదట కూడా పాపము చేయునట్లు మనలను ప్రభావితం చేయజాలదు. ఒక విధంగా, పౌలు రోమా 6:2-11లో చెబుతున్నట్టుగా, మరణము మనలను పాపము యొక్క యాజమాన్యము నుండి విడిపిస్తుంది. మరొక విధంగా, మన శరీరములు సమాధులలో అపస్మారక స్థితిలో, అవి మంచివైనను లేదా చెడ్డవైనను, ఏ ఆలోచనయైనను చేయలేనివిగా, ఏ చర్యనైనను చేపట్టలేనివిగా లేదా ఎటువంటి అనుభూతినైనను అనుభవించలేనివిగా నిలిచియుండును.

కాని మరణములో మన శరీరములు మరియు జీవాత్మలు తాత్కాలికంగా వేరుపరచబడినప్పటికిని, మన శరీరములు మనలో భాగమైయుండవని బైబిలు ఎన్నడును చెప్పడంలేదు. అవి పాతిపెట్టబడినను, లేదా నశించిపోయినవన్నట్టు తోచినను, మన శరీరములు మన భాగమైయుండును. దీనికి సంబంధించిన ఉదాహరణములు బైబిలులో ఎన్నో ఉన్నాయి. ఉదాహరణకు, 1 సమూ 25:1, సమూయేలు రామాలోనున్న అతని ఇంటి నివేశనములో సమాధిచేయబడెనని సెలవిస్తుంది. 1 రాజులు 2:10, దావీదు యెరూషలేములో, అనగా దావీదు పట్టణములో సమాధి చేయబడెనని చెప్పుచున్నది. యూదా రాజులు పితామహుడైన దావీదు పట్టణమందు పాతిపెట్టబడిరనేది, రాజులు మొదటి మరియు రెండవ గ్రంథం, మరియు దినవృత్తాంతములు రెండవ గ్రంథమందంతటను గల క్రమప్రకారమైన పల్లవియైయున్నది. వారి శరీరములు యింకను వారికే చెందియున్నవి, గనుక వారి మూర్తిమంతములలో భాగమైయున్నవి.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వెస్ట్ మినిస్టర్ సంక్షిప్త మతోపదేశము, 37వ ప్రశ్నోత్తరములో, మన మరణమును ఈ క్రింది విధంగా వర్ణించుచున్నది: ఈ క్రింది ప్రశ్నకు జవాబుగా:

> మరణములో విశ్వాసులు క్రీస్తు నుంచి ఏ యే మేళ్లు పొందుదురు?

మతోపదేశము ఇచ్చిన జవాబు:

> విశ్వాసుల జీవాత్మలు వాటి మరణంలో పరిశుద్ధతతో పరిపూర్ణము చేయబడును, మరియు వెంటనే మహిమలోనికి ప్రవేశించును; వాటి శరీరములు, యింకను క్రీస్తుతో ఐక్యమైయుండి, పునరుత్థానము వరకు, వాటి సమాధులలో విశ్రాంతి నొందుచుండును.

ఇక్కడ, మరణములో విశ్వాసులకు రెండు నిర్ణీత విధికృతములున్నవని — ఒకటి వారి జీవాత్మల కోసం, రెండవది వారి శరీరముల కోసమైన అంతములున్నవని — మతోపదేశం చెబుతుంది. మన జీవాత్మలు పరలోకమందలి మహిమలోనికి ప్రవేశిస్తాయి, కాని మన శరీరములు, యింకను క్రీస్తుతో ఏకమైయుండుటనుబట్టి, వాటి సమాధులలో విశ్రాంతి నొందుచుండును — పునరుత్థానమందలి నూతన జీవము కొరకు వేచియుంటూ, నిశ్చేష్టముగా నిలిచియుండును.

> మన జీవాత్మ పరలోకమందును మరియు మన శరీరం సమాధిలోను ఉన్నప్పుడు, అవును, మనము ఒకే సమయంలో రెండు చోట్ల ఉన్నామని చెప్పడం సమంజసమేనని నేననుకుంటున్నాను. దీనికి కొంచెం వివరము అవసరమైయున్నది మరియు సంక్షిప్త మతోపదేశంలోని ఒక సమాధానం ఈ విషయంలో చాలా మంచిదైయున్నది. “విశ్వాసుల జీవాత్మలు వాటి మరణంలో పరిశుద్ధతతో పరిపూర్ణము చేయబడును, మరియు వెంటనే మహిమలోనికి ప్రవేశించును. వాటి శరీరములు, యింకను క్రీస్తుతో ఐక్యమైయుండి, పునరుత్థానము వరకు, వాటి సమాధులలో విశ్రాంతి నొందుచుండును.” జీవాత్మ శరీరములో నుంచి వెడలిపోవునను విషయమును గూర్చిన దీనిలోని మొదటి భాగము, 2 కొరింథీ 5:1-10లోని అంశమైయున్నది. తన ప్రస్తుత మర్త్య శరీరము భూసంబంధమైన ఒక గుడారమనియు, మరణమును గూర్చి ఆయన ఆనందించడం లేదనియు, ఎందుకనగా అప్పుడు అదొక అసహజమైన స్థితియై యున్నట్టు, ఆయన జీవాత్మ ఆయన శరీరము నుంచి వేరుచేయబడుననియు పౌలు చెబుతున్నాడు.
>
> — డా. నాక్స్ ఛేంబ్లిన్

ఒకే సమయములో రెండు చోట్ల ఉండుటకు సంబంధించిన ఈ ఉద్రిక్తత పరలోకమందు సహితం అనుభూతి చెందబడుతుంది. పరలోకము మనము ఆశించు దానిని మించిన ఒక అద్భుత సీమయై యుండుననే విషయంలో సందేహమేమియు లేదు. కాని పరలోకంలో సహితం మన రక్షణ అప్పటికి



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఇంకను సంపూర్ణం కాలేదనే విషయం కూడా నిజమే, ఎందుకనగా మన శరీరములు అప్పటికి యింకను పునరుత్థానము కాలేదు. శరీర పునరుత్థానమును గూర్చి పౌలు రోమా 8:23లో ఏమని సెలవిస్తున్నాడో ఒకసారి వినండి:

> ఆత్మ యొక్క ప్రథమ ఫలముల నొందిన మనము కూడ, దత్త పుత్రత్వము కొరకు,అనగా మన దేహము యొక్క విమోచనము కొరకు కనిపెట్టుచు, మనలో మనము మూలుగుచున్నాము (రోమా 8:23).

ఇక్కడ, మనకు పునరుత్థానమైన శరీరములు లేవు గనుక, మనము ఈ జీవితంలో మూలుగుదుమని పౌలు సెలవిచ్చాడు. కాని పరలోకమందలి జీవాత్మలు వాటి నూతన శరీరముల కొరకు కూడా, యింకను వేచియుండును. కాబట్టి, ఒక విధంగా, అవి వాటి శరీరముల విమోచనము కొరకు వేచియుంటూ, అవి కూడా మూలుగుచున్నవని ఆలోచించడంలోనే అర్థమున్నది.

> మనము పొందు శరీరములు కేవలము సానుకూలమైన మట్టి వస్త్రములు, ఐచ్ఛిక సరంజామా అయ్యున్నవి, గనుక మనము శరీరముల నుంచి జీవాత్మలు వేరుచేయబడుట విషయంలో సంపూర్తిగా సంతృప్తిపడియున్నాము మరియు సంతోషిస్తున్నామని కొందరనుకుంటారు. ఇది కొంచెం బైబిలు సంబంధమైన దాని కంటె ఎక్కువ అనుభవ వాంఛలేనిదిగా ఉన్నట్టు అనిపిస్తుంది. కాబట్టి, నీ వ్యక్తిగత మరణమునకును, వాగ్దానము చేయబడిన మృతుల పునరుత్థానమునకును మధ్య నున్న, ఆ మధ్యంతర పరిస్థితి ఎటువంటి స్థితియై యుండవచ్చు? అది ఎలా ఉంటుంది? దీనిని గూర్చి మనకు ఛాయాచిత్రములతో కూడిన నివేదిక రూపమేదియు ఇవ్వబడలేదు. దీనికి సంబంధించిన వివరణాత్మకమైన వర్ణనలు మనకు తెలుపబడలేదు. కాని లేఖనము మనకిస్తున్న సమాధానం అత్యధికమైన అభయమునిచ్చునదై యున్నది మరియు అది సంబంధిత సంబంధమును అత్యున్నతంగా తెలియజెప్పుతుంది. మనము ప్రభువుతో కూడా నుందుము.
>
> — డా. గ్లెన్ స్కోర్గి

వర్తమాన కాల జీవితమును మరియు భౌతిక మరణమును మనస్సులో ఉంచుకొన్న మనము, నూతన జీవములో మన విమోచనము ఎలా సంపూర్తి అవుతుందో తెలిసికోడానికి ఇప్పుడు సిద్ధంగా ఉన్నామని అర్థం.

## నూతన జీవము

మన శరీరములు సర్వసాధారణ పునరుత్థానములో జీవమునకు పునరుద్ధరింపబడినప్పుడు అవి నూతనమైన, పరిపూర్ణమైన జీవము పొందును. పునరుత్థానములో, పాపము వలన పరిణామములు చివరకు మరియు ఎప్పటికీ మన నుంచి సంపూర్తిగా దూరంగా ఉంచబడును. ఈ విషయాన్ని మనము రోమా 8:23, 1 కొరింథీ 15:12-57, మరియు ఫిలిప్పీ 3:11లో చూడవచ్చును. రక్షణలోని ఈ దశను దేవశాస్త్ర విద్వాంసులు తరచుగా మహిమపరచబడుట యని సూచిస్తుంటారు, ఎందుకనగా మనము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మహిమాన్వితమైన, పరిపూర్ణమైన మానవులముగా చేయబడుటగా ఇది మనలో పరిణమిస్తుంది. మనము మహిమపరచబడుట గూర్చి లేఖనము ఎక్కువ వివరములు తెలియజేయడము లేదు. కాని మహిమపరచబడిన మన శరీరములను పౌలు 1 కొరింథీ 15వ అధ్యాయంలో ప్రస్తుతము మనకున్న శరీరములతో పోల్చాడు. 1 కొరింథీ 15:42-44లో పౌలు ఏమి వ్రాసాడో ఒకసారి చూద్దాము:

> **శరీరము క్షయమైనదిగా విత్తబడి అక్షయమైనదిగా లేపబడును; ఘనహీనమైనదిగా విత్తబడి మహిమగలదిగా లేపబడును; బలహీనమైనదిగా విత్తబడి, బలమైనదిగా లేపబడును; ప్రకృతిసంబంధమైన శరీరముగా విత్తబడి ఆత్మసంబంధ శరీరముగా లేపబడును. ప్రకృతిసంబంధమైన శరీరమున్నది గనుక ఆత్మసంబంధమైన శరీరముకూడ ఉన్నది (1 కొరింథీ 15:42-44).**

మనమిప్పుడు కలిగియున్న శరీరములు మరియు మనము పునరుత్థానమందు కలిగియుండబోవు శరీరముల మధ్య నెలకొను ఖచ్చితమైన కొనసాగింపులు మరియు తెగదెంపులను గూర్చి మనము రూఢిగా చెప్పజాలము. క్రీస్తు శరీరము ఆయన పునరుత్థానమందు మార్పులకు లోనైనట్టుగానే, మన శరీరములు కూడా మార్పునొందును. అవి వినూత్నపరచబడి పరిపూర్ణమగును. అవి అక్షయమైనవి, మహిమాన్వితమైనవి, శక్తిమంతమైనవి మరియు ఆత్మసంబంధమైనవై యుండును. కాని అవి బొత్తిగా మానవ శరీరములైయుండును. మన పునరుత్థానమందు, మనమేమై యుండవలెనని దేవుడు ఎల్లప్పుడు మనకొరకు ప్రణాళిక రచించాడో, చివరకు అదే అయ్యుందుము.

పాపమునకు ఫలితంగా మన శరీరములు మృతిచెందెను; భౌతిక మరణము, మానవ పతనమందలి మానవుల దుర్మార్గతకు విరోధంగా దేవుడు తీర్చిన తీర్పైయున్నది. కాని మన శరీరముల పునరుద్ధరణను గూర్చి సువార్త ప్రచురము చేయుచున్నదనేది సువర్తమానమైయున్నది. యేసు మనలను ఆరోగ్యవంతమైన వ్యక్తులనుగా, శరీరమును మరియు జీవాత్మను, విమోచించడానికి వచ్చాడని అది మనకు తెలియజెప్పుతుంది. ఈ విమోచనము మహిమాన్వితమైనది. గొప్ప సంతోషానికి మరియు మహోత్సవానికి ఇదొక హేతువైయున్నది. మన శరీరములు పునరుత్థానమగుటను బట్టి, మనము చివరకు మరణముపై విజయమును సమర్థవంతముగా ప్రకటిస్తాము. చివరికి దేవుడు మన కోసం నూతన ఆకాశములు మరియు నూతన భూమియందు దాచియుంచిన సకల ఆశీర్వాదములను స్వాస్థ్యముగా పొందడానికి సిద్ధపడినవారమవుదుము. చివరికి యేసు క్రీస్తు విజయాన్ని మనము మన సొంత కన్నులతో చూస్తాము.

ఇంతవరకు రక్షణకు సంబంధించి మనము చేయుచుండిన చర్చలో, మనము పాపక్షమాపణ మరియు శరీర పునరుత్థానమును గూర్చి వివరించిన, అపొస్తలుల విశ్వాస ప్రమాణములోని విశ్వాస విషయిక సూత్రములను చర్చించాము. ఇప్పుడు, మనము నిత్య జీవము అను అంశముపై మన దృష్టిని కేంద్రీకరించుదాము.

# నిత్య జీవము

నిత్య జీవమును గూర్చి అపొస్తలుల విశ్వాస ప్రమాణము దాని విశ్వాస విషయిక చివరి సూత్రములో పేర్కొంటుంది:

> నిత్య జీవమును
> నమ్ముచున్నాను.

ఈ సందర్భములో, విశ్వాస ప్రమాణము చిరకాలముండు జీవమును దృష్టిలో ఉంచుకొనుచున్నది, ఇది తరచుగా మన శరీరముల పునరుత్థానము తరువాత నిత్య జీవమని పిలువబడుచున్న విషయమైయున్నది. దేవుని విశ్వసనీయమైన ప్రజలందరు చివరికి పరిపూర్ణమైన, ధన్యకరమైన, అక్షయమైన, అనంతమైన జీవమును ప్రతిఫలముగా పొందుదురనే నమ్మకమును విశ్వాస ప్రమాణము రూఢిపరచుచున్నది.

చిరకాలము నిలిచియుండు జీవమును గూర్చి మనము చెప్పుకోగల విషయాలు అనేకం ఉన్నప్పటికిని, ఈ పాఠంలో మన దృష్టిని మూడు విషయాలపై కేంద్రీకరించుదాము: మొదటిది, నిత్యము నిలిచియుండు జీవము యొక్క సమయాన్ని పేర్కొంటాము. అది ఎప్పుడు మొదలవుతుంది? రెండవది, నిత్య జీవము యొక్క శ్రేష్ఠత్వమును గూర్చి తెలుసుకుంటాము. ఈ జీవితము ఇతర జీవితముల కంటె ఎలా భిన్నమైనదై యున్నది? ఇక మూడవది, మనము నిరంతరము జీవించియుండు చోటును పేర్కొంటాము. నిత్య జీవము మొదలయ్యే సమయంతో మొదలుపెట్టుదాము, రండి.

## సమయం

> నిత్య జీవము ఎప్పుడు మొదలవుతుంది? మనము జీవము కలిగియుండుటకును మరియు ఆ జీవమును సమృద్ధిగా కలిగి యుండుటకును ఆయన ఈ లోకమునకు వచ్చాడని క్రీస్తు సెలవిచ్చాడు. క్రీస్తునందుండుట, క్రీస్తు శిష్యుడైయుండుట, మనలను గుణాత్మకంగా అతీతమైన జీవిత విధానానికి పరిచయం చేస్తుందని ఆయన నిశ్చయంగా సుచిస్తున్నాడు, కాని నిత్య జీవమంటే అదేన? మనము మర్త్యమైన ఈ ఉనికి పరిధిలో నుంచి దీనికి ఆవల నున్న జీవితంలోనికి వెడలిపోయినప్పుడు నిత్య జీవము మొదలవుతుందా? నిత్య జీవము మొదలయ్యే సమయం అదేనా? అవును, ఒక విధంగా అవును. కాని మరొక విధంగా, నూతన జీవము, మనలను సమాధి గుండా తీసికొనివెళ్లి, నిత్యత్వములోనికి నెట్టివేయు క్రీస్తునందలి పునరుత్థాన జీవము, దేవునితో కూడా నుండు అనంతమైన నిత్యత్వము, ఇప్పుడు మనలో ఒక విత్తనముగా నాటబడిన జీవమై యున్నది. ఎప్పటికిని అంతముకాని జీవము ఇప్పుడు మొదలవుతుంది, ఈ నిత్య జీవము కేవలము అనంతము చేత నిర్వచింపబడిన జీవము కాదు, కాని ఇప్పుడు క్రీస్తునందు మరియు దేవుని యందు కేంద్రీకృతమై యుండి, మానవుల కొరకు ఉద్దేశింపబడినదంతయు సంపూర్ణంగా పునరుద్ధరింపబడు దిశగా సాగుచుండు

> జీవమని గుణాత్మకంగా నిర్వచింపబడిన జీవమైయున్నదని అర్థం చేసికొనడం ముఖ్యం. మనమింకను బాధాకరమైన, పోరాటముతో కూడిన, ముక్కచెక్కలైయున్న లోకంలో ఉన్నప్పుడే పాతుకొనజేయబడిన ఆ జీవములో మనము ఇప్పుడు పాల్గొందుము.
>
> — డా. గ్లెన్ స్కోర్గి

విశ్వాసులు, వర్తమాన కాల వాస్తవముగా, అది వరకే నిత్యజీవముగలవారై యున్నారని లేఖనము తరచుగా చెప్పుచుండును. ఈ విషయాన్ని మనము యోహాను 10:28, 1 తిమోతి 6:12, 1 యోహాను 5:11-13లోను, మరియు అనేక ఇతర వాక్యభాగాలలోను చూడవచ్చును. ఒక ఉదాహరణగా, యోహాను 5:24లో వ్రాయబడిన ప్రకారం యేసు సెలవిచ్చిన సంబంధిత మాటలేమిటో వినండి:

> నా మాట విని నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు నిత్య జీవము గలవాడు; వాడు తీర్పులోనికి రాక మరణములొ నుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చ యముగా చెప్పుచున్నాను (యోహాను 5:24).

నిత్యజీవము లేదా నిరంతరము నిలిచియుండు జీవము, మనము క్రీస్తుతో కలిగియుండు ఐక్యతలో నుంచి ఫలించు వర్తమాన కాల వాస్తవమని యేసు మరియు క్రొత్త నిబంధన రచయితలు కొన్ని పర్యాయములు తెలియజెప్పారు. సహజంగానే ఇది నిజమే అయ్యున్నది. మన శరీరములు మరణించినప్పటికిని, మన జీవాత్మలు ఎన్నటికిని మరణించవు. మనమిప్పుడు కలిగియున్న ఆత్మసంబంధమైన జీవము, మనము నిరంతరము కలిగియుండు అదే జీవమైయున్నది.

మరొక ప్రక్క కడపటి న్యాయవిమర్శలో మనకు నిత్య జీవము మన స్వాస్థ్యముగా ఇయ్యబడుననే వాస్తవమును గూర్చి లేఖనము మరి ఎక్కువ తరచుగా సెలవిస్తుంది. ఈ సత్యమును మనము మత్తయి 25:46, మార్కు 10:29, 30, యోహాను 12:25, రోమా 2:5-7, మరియు యూదా 21లో చూడవచ్చు. ఉదాహరణకు, యోహాను వ్రాసిన సువార్తలోని 6:40లో ఏమని వ్రాశాడో గమనించండి:

> కుమారుని చూచి ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందుటయే నా తండ్రి చిత్తము; అంత్యదినమున నేను వానిని లేపుదును (యోహాను 6:40).

యోహాను ఇక్కడ సెలవిస్తున్నట్టు, మనము నిత్య జీవమును సంపూర్ణంగా పొందడమనే లేఖనము తరచుగా మన శరీరముల పునరుత్థానముతో జోడిస్తుంది. మన శరీరములు సజీవమైనవిగా చేయబడినప్పుడు, సంపూర్ణంగా విమోచింపబడిన మరియు సంపూర్ణంగా పునరుద్ధరింపబడిన మానవ జీవులముగా, మనము శరీరము మరియు జీవాత్మతో, నిరంతరము జీవిస్తాము.

> మనము క్రీస్తునందు ఏకమై యుండుట ద్వారా, క్రీస్తునందు మనము పొందనైయున్న విషయం, "అదివరకే ఉన్నది" మరియు "యింకను లేనిదైయున్నది" అని వర్ణించడం సహాయకరంగా ఉంటుందని

> నేననుకుంటున్నాను. క్రీస్తు వలన మేలులు, నిత్య జీవముతో సహా, మనము క్రీస్తును స్వీకరించినప్పుడు, మనము క్రీస్తునందు మన విశ్వాసముంచినప్పుడు, "అదివరకే" మనవైయున్నవనేది, నేనిలా అనడంలో నున్న నా భావమైయున్నది. అవన్నీ మనవైయున్నవి — మనము నిత్య జీవము కలిగియున్నాము. అట్లయినను అదే సమయంలో, సహజంగానే, మనము క్రీస్తునంగీకరించిన మీదట కూడా, ఇంతలో క్రీస్తు తిరిగి రానట్లయితే, మనలో అనేకులము వృద్ధులమవుదుము, రోగిష్టులమవుదుము, మరణించుదుమనేది ఈ అవగాహన చొప్పున అది యింకను జరుగలేదు. ఈ అవగాహన చొప్పున, నిత్య జీవమును గూర్చిన "ఇంకను లేనిదైయున్నది" అనే విషయం మన కోసం యింకను వేచియుండును. గనుక "అదివరకే," "యింకను లేనిది" అనేవి, అవును మనకు నిత్య జీవమున్నది, అట్లయినను అదే సమయంలో, నిత్య జీవము మన కొరకు నూతన ఆకాశములు మరియు నూతన భూమిలో వేచియున్నదను విషయాన్ని మనము అర్థం చేసికోడానికి సహాయకరంగా ఉంటాయని నేననుకుంటున్నాను.
>
> — డా. జెఫ్రి జ్యు

మన జీవాత్మల కొరకైన నిత్య జీవము మనము తిరిగి జన్మించినప్పుడు ఈ జీవితములో మొదలువుతుందని చెప్పడము న్యాయసమ్మతమైనదే అని చెప్పడంలో అర్థమున్నది. కాని కడపటి న్యాయవిమర్శలో మన శరీరములు లేపబడునంత వరకు మనము సంపూర్ణంగా సజీవులమై యుండము. అప్పుడు మాత్రమే మన మొత్తం అస్తిత్వం దేవుని ఎదుట జీవిస్తుంది. అంతకంటె ముందు, మనము మన జీవాత్మలు విమోచింపబడుట ద్వారా నిత్య జీవమును గూర్చిన పూర్వానుభవము కలిగియుందుము. కాని మన శరీరములకు కూడా నూతన జీవము ఇవ్వబడినప్పుడు మాత్రమే మనము నిజముగా దేవుడు ఉద్దేశించిన విధంగా జీవిస్తాము.

నిత్య జీవమునకు సంబంధించిన "సమయము"ను గూర్చిన ఈ గ్రహింపుగలవారమై, ఇప్పుడు దాని శ్రేష్ఠత్వమును గూర్చి కూడా తెలుసుకుందాము.

## శ్రేష్ఠత్వము

బైబిలులో, నిత్య జీవము కేవలము మనము ఉనికిగలవారమై యుండుట మరియు సంబంధిత జాగురూకత నిరంతరము కొనసాగుచుండుటకు సంబంధించిన విషయం కాదు. ఎంతైనా, దేవుని నిత్య తీర్పు క్రింద ఉన్నవారు సహితం కొనసాగుచుండు అస్తిత్వము మరియు జాగురూకతగలవారై యున్నారు. విశేషంగా, మనము దేవుని ఆశీర్వాదముల క్రింద నిరంతరము జీవించెదమనేది, నిత్య జీవము యొక్క ప్రధానమైన శ్రేష్ఠత్వమై యున్నది. ఈ అవగాహన చొప్పున, నిత్య జీవము కలిగియుండుట, దేవుని అనుగ్రహము మరియు ఆశీర్వాదము పొందుటయై యున్నది. మరియు తారతమ్యమునుబట్టి, మరణము ననుభవించుట అనగా, దేవుని ఉగ్రత మరియు శాపము క్రిందికి రావడమైయున్నది. నిత్య జీవము



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

మరియు నిత్య మరణములో కొనసాగుచునుండు ఉనికియై ఉన్నది. ఈ ఉనికి యొక్క శ్రేష్ఠత్వమే ఈ రెండింటికి మధ్య నున్న తేడా. యోహాను 17:3లో యేసు చేసిన ప్రార్థనలోని ఒక భాగం ఇలా ఉన్నది:

> అద్వితీయ సత్యదేవుడవైన నిన్ను ను, నీవు పంపిన యేసు క్రీస్తును ఎరుగుటయే, నిత్య జీవము (యోహాను 17:3).

ఇచ్చట, నిత్య జీవము, దేవుని మరియు యేసును ఎరుగుటతో సమానమని యేసు బోధించాడు. ఈ సందర్భములో, అనురాగసహితమైన అనుబంధం, ఎరుగుట యనే ఆలోచనలోని అంతర్భావమైయున్నది. నిత్య జీవము కేవలము ఉనికి లేక జాగురూకత యొక్క పరిభాషలో కాదు, కాని దేవుని ప్రేమను అనుభవించుటను గూర్చిన పరిభాషలో నిర్వచింపబడిందనేది యేసు తెలియజెప్పుచుండెను.

లేదా, జీవము మరియు మరణమును పౌలు రోమా 7:9-11లో రచించిన మాటలలో ప్రస్తావించిన విధానమును గూర్చి ఆలోచించండి:

> ఒకప్పుడు నేను ధర్మశాస్త్రము లేకుండ జీవించుచుంటిని గాని, ఆజ్ఞ వచ్చినప్పుడు పాపమునకు మరల జీవము వచ్చెను; నేనైతే చనిపోతిని. అప్పుడు జీవార్థమైన ఆజ్ఞ నాకు మరణార్థమైనట్టు కనబడెను. ఏలయనగా పాపము ఆజ్ఞను హేతువుచేసికొని నన్ను మోసపుచ్చి దానిచేత నన్ను చంపెను (రోమా 7:9-11).

పౌలు ఇక్కడ వర్ణించిన కాలమందంతటను, ఆయన శారీరకంగాను మరియు మానసికంగాను సజీవుడై యుండెను. ఆయన చైతన్యయుతమైన, సహేతుకమైన జీవమైయుండెను. అట్లయినప్పటికిని, ఆయన మొదట సజీవుడై యుండెననియు, ఆ తరువాత చనిపోయినవాడై యుండెననియు, చంపబడినవాడై యుండెననియు స్వాధికారంతో చెబుతున్నాడు. వ్యత్యాసమనేది, దేవుని సముఖమందలి ఆయన స్థితియై యుండినది. ధర్మశాస్త్రము ఆయనను దండించుటకు ముందు, ఆయన సజీవుడైయుండెను. కాని ధర్మశాస్త్రము ఆయనను దేవుని శాపము క్రింద ఉంచగానే, పౌలు మృతిచెందినవాడాయెను. అటుతరువాత, ఆయన క్రీస్తు నంగీకరించినప్పుడు, ఆ మీదట శాపము తొలగింపబడినప్పుడు, ఆయన నూతన జీవముగలవాడై యున్నాడని వర్ణింపబడుటకు యోగ్యుడయ్యాడు. ఇదే ఆలోచనను మనము యోహాను 5:24 మరియు 1 యోహాను 3:14లో చూడగలము.

ఈ విషయాన్ని ఈ విధంగా ఆలోచించండి: అంత్య దినాన, మృతులైనవారందరు సర్వసాధారణ పునరుత్థానమందు తిరిగి లేపబడుదురు. అమర్త్యమైన మన జీవాత్మలు తిరిగి లేపబడిన మన శరీరములతో తిరిగి ఐక్యమగును. యోహాను 5:28-29 ప్రకారం, మేలు చేసినవారు ప్రతిఫలము పొందుటకును, కీడు చేసినవారు దండింపబడుటకును తిరిగి లేతురు. ఈ ఇరువురును నిరంతరము తిరిగి లేపబడిన వారి శరీరములతో చైతన్యయుతమైన జీవితములు జీవిస్తారు. కాని నీతిమంతుల అంతము "జీవమనియు," దుర్మార్గుల అంతము "మరణమనియు" బైబిలు చెబుతుంది. వారు ఉనికి కలిగియుంటారా లేదా, లేక అనుభవములుగలవారై యుంటారా లేదా అనేది వ్యత్యాసం కాదు. వారు దేవునితో కలిగియుండు సంబంధమే వ్యత్యాసమైయున్నది. మనము దేవుని ఆశీర్వాదముల క్రింద

ఉన్నట్లయితే, మనము సజీవులమై యున్నామని బైబిలు సెలవిస్తుంది. మనము ఆయన శాపము క్రింద ఉన్నట్లయితే, మనము మృతమైనవారమే అని కూడా బైబిలు చెబుతుంది. కాబట్టి, నిత్య జీవమనేది దేవునితో నుండు ధన్యకరమైన సంబంధములో కొనసాగుచునుండు చైతన్యయుతమైన ఉనికియై యున్నది. అయితే ఈ ఆశీర్వాదములు ఏమై యున్నవి? ధన్యకరమైన జీవితం ఎలా ఉంటుంది?

> దేవునితో కూడా నుండు మన నిత్య జీవమును గూర్చి చెప్పుకోవలసి వస్తే, అది కేవలము మేఘాల మీద తేలియాడుచున్నట్టుండునదని మనము భావించకూడదని నేనాలోచిస్తున్నాను. కాని మనము, తిరిగిలేపబడిన నూతన శరీరములు కలిగియుందుము; పాపము, రోగము మరియు మరణము చేత స్పృశింపబడని శరీరములు కలిగియుందుము. మనము అమర్త్యులమై యుందుము; మనము ఎన్నటికిని మరణించము. మరియు మనము నూతన భూమిపై జీవించుదము. అయితే సంబంధిత వివరాలు మనతో దోబూచులాడుతున్నాయి — నిత్య జీవములో ఏ యే విషయాలుంటాయి? మనకు వివరాలన్నీ తెలియవు, కాని మనకు ఎంతో కొంత బాధ్యత ఉంటుందనేది మాత్రం తెలుసు. మనము క్రీస్తుతో కూడా ఏలుబడి చేయుచుందుము. మనము పరస్పరం ప్రతిస్పందించే దేవుడు సృజించిన జగత్ వ్యవస్థ నూతన విశ్వమై యుంటుంది కాబట్టి, నేనిలా అర్థం చేసుకుంటున్నాను. గనుక అచ్చట మనము చేయవలసిన నిర్దిష్టమైన విషయాలుంటాయని నేను భావిస్తున్నాను. కాని ప్రాథమికంగా, క్రొత్త నిబంధన నొక్కి వక్కాణిస్తున్న విషయం, అది ఎంతో ఆసక్తికరమైనదై యున్నట్టుగా, మనము చేసే పనులను గూర్చినది కాదు, అయినా అది పారవశ్యం కలిగించునది మరియు ఈడేర్చునదై యుంటుందని నేను నమ్ముతున్నాను. అయితే దేవుడు మనతో కూడా ఉంటాడని క్రొత్త నిబంధన నొక్కి వక్కాణిస్తుంది. మనము ఆయనను ముఖాముఖిగా చూతుము. ఆయనతో మనము కలిగియుండు సహవాసము, సకల విషయాలలో సంతృప్తి కలుగజేయునదై యుంటుంది.
>
> — డా. టామ్ స్క్రెయినర్

ప్రఖ్యాతిగాంచిన దేవశాస్త్ర విద్వాంసుడు, లూయిస్ బెర్ఖాఫ్, 1873-1957 వరకు జీవించినవాడు, ఆయన రచించిన సిస్టమాటిక్ థియోలజి అనే పుస్తకం, 6వ భాగం, 5వ అధ్యాయంలో నిత్య జీవమునకు సంబంధించిన కడపటి స్థితిని వర్ణించాడు. అది ఇలా ఉన్నది:

> ఈ జీవితము యొక్క సంపూర్ణతను దేవుని సహవాసములో అనుభవించవచ్చు . . . వారు యేసు క్రీస్తునందు దేవుని ముఖాముఖిగా చూచెదరు, ఆయనయందు సంపూర్ణ సంతృప్తిని కనుగొందురు, ఆయన యందు ఆనందించుదురు, మరియు ఆయన వారిని మహిమపరచును . . . సామాజిక గుర్తింపు మరియు సమాజంలోని సభ్యుల నడుమ సంబంధ వ్యవహారాలు ఉన్నత

> స్థాయిలో ఉంటాయి . . . ప్రతి ఒక్కరి సంతోషము పరిపూర్ణమైనది మరియు నిండైనదై యుంటుంది.

కొన్ని విధాలలో, నిత్య జీవము యొక్క స్వభావమును గూర్చి బైబిలు అతి తరచుగా చెప్పకపోవడమనేది వింతైన విషయంగా అగుపించవచ్చు. ఎంతైనా, నిత్య జీవము మారుమనస్సు నొంది క్రీస్తునందు రక్షణార్థమైన విశ్వాసము కలిగియుండువారికి సువార్త అనుగ్రహించు గొప్ప ప్రతిఫలమైయున్నది. అయితే లేఖనము నిత్య జీవము గూర్చి విస్తృతంగా సాధారణమైన మాటలలో చెప్పుటకు మొగ్గుచూపుట వాస్తవమైయున్నది. దేవుడు తన ప్రజలతో నివసించుననియు, గనుక మరణమైనను దుఃఖమైనను ఇక ఉండదని ప్రకటన 21:3, 4 చెప్పుచున్నవి. మనము నూతన శరీరములుగలవారమై యుందుము, మరియు మనము పాపము యొక్క ఉనికి, కలుషితము మరియు ప్రభావము ఏమియు లేనివారమై యుందుము. అయితే వివరాలేమై ఉన్నాయి? సత్యమేమంటే, బైబిలు ఈ విషయమును గూర్చి చాలా తక్కువగా వివరిస్తుంది. దానికి బదులుగా, దేవుడు మంచివాడై యున్నాడని మనము నమ్మవలెననియు, ఆయన మన కోసం దాచియుంచిన అద్భుతకార్యములను గూర్చి మరీ ఎక్కువగా ఊహించుకొనకూడదనియు అది మనలను అత్యధికంగా ప్రోత్సహిస్తుంది. 2 కొరింథీ 12:2-4లో పౌలు ఏమి వ్రాసాడో ఒకసారి చూద్దాము:

> క్రీస్తునందున్న యొక మనుష్యుని నేనెరుగుదును. . . అతడు మూడవ ఆకాశమునకు కొనిపోబడెను; . . . అతడు పరదైసులోనికి కొనిపోబడి, వచింప శక్యము కాని మాటలు వినెను; ఆ మాటలు మనుష్యుడు పలుకకూడదు (2 కొరింథీ 12:2-4).

ఈ అనుభవమును గూర్చి పౌలు ఏమని తెలియజెప్పుతున్నాడో గమనించండి. వినబడిన మాటలు వచింపశక్యముకానివై యుండెను — అవి మనుష్యుల భాషలలో చాలినంత సరిగా వ్యక్తము చేయబడజాలనివై యుండెను. అంతమాత్రమేగాక, ఈ మూడవ ఆకాశమందుండిన విషయాలను గూర్చి మాటలాడుటకు మనుష్యుడు అనుమతింపబడలేదు. ప్రస్తుతానికి దేవుడు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచడం ఎంతో ఆశ్చర్యజనకమైనదై యున్నది.

ఇది పరదైసు మాత్రమే అయ్యుండెను — మన పునరుత్థానమునకు ముందటి మధ్యంతర స్థితియై యుండెను. పరలోకమును గూర్చిన రహస్యాలు వెల్లడింపబడజాలనివై యున్నట్లయితే, కడపటి స్థితిని గూర్చిన రహస్యాలు యింకా ఎంత ఎక్కువగా వెల్లడింపబడకుండా ఉండునుకదా? క్రీస్తు తిరిగి వచ్చునప్పుడు జీవితం ఎంత ఆశ్చర్యకరమైనదై యుంటుందో ఊహింప నెవరికి సాధ్యం? ఇక దుఃఖముండదు, బాధ ఉండదు, నిరాశ ఉండదు, లేదా మరణమైనను ఉండదని బైబిలు మనకు తెలియజెప్పుతుంది. ఈ విషయాలు ఆశ్చర్యకరము మరియు సత్యమునై యున్నవి, కాని వీటిని గూర్చిన వివరాలు బైబిలు మనకు ఎక్కువగా చెప్పడం లేదు.

మనము నిత్య జీవము మొదలయ్యే సమయము, మరియు దాని శ్రేష్ఠత్వమును గూర్చి తెలుసుకున్నాము గనుక, ఇప్పుడు చివరి అంశాన్ని చూద్దాము: మనము నిరంతరము జీవించియుండు స్థలము.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

## స్థలము

మనము నిరంతరము జీవించనై యున్న స్థలము, నూతన ఆకాశము మరియు నూతన భూమియై యున్నదని లేఖనము తరచుగా మాటలాడుచుండును. ఈ విషయాన్ని మనము యెషయా 65:17, యెషయా 66:22, 2 పేతురు 3:13, మరియు ప్రకటన 21:1లో చూడవచ్చును. ఆకాశములు మరియు భూమి యొక్క ఈ పునఃసృష్టి, బైబిలులోని సమస్త విషయాలు కలిసియున్న కథాభూమికను సంపూర్ణము చేయుచున్నది. దేవుడు భూమ్యాకాశములను సృష్టించినప్పుడు, ఆది 1:1తో చరిత్ర ఆరంభమయ్యింది. కాని అటుతరువాత అది మానవుడు పాపములో పతనమగుట వలన దుర్నీతిమయమై, దేవుడు నివాసముండదగని చోటుగా చేయబడింది. మానవాళి మరియు సృష్టి విమోచింపబడుచున్న విధానమును గూర్చిన కథను మిగిలిన బైబిలు తెలియజేస్తుంది. యేసు తిరిగి వచ్చినప్పుడు, చివరకు దేవుడు భూమి మీద పునరుత్థానులైన తన ప్రజలతో కూడా నివసించునట్లు, ఆకాశములు మరియు భూమి విమోచింపబడి వినూత్నపరచబడుట కడపటి పరిణామమవుతుంది. మనము ఈ క్రింది విధంగా ప్రార్థించవలెనని యేసు మనకు నేర్పించినప్పుడు, మత్తయి 6:9-10 ప్రకారం యేసు మనస్సులో ఈ లక్ష్యముండినది:

> పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధపరచబడు గాక, నీ రాజ్యము వచ్చుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక (మత్తయి 6:9-10).

దేవుని రాజ్యము, దేవదూతలు మరియు వెడలిపోయిన పరిశుద్ధుల జీవాత్మలు నివసించు ఆకాశములందును, మనము నివసించుచున్న ఈ భూమి మీదను సంపూర్ణముగా ప్రత్యక్షపరచబడవలెననే లక్ష్యము ఎల్లప్పుడు ఉండినది. అందుచేతనే దేవుడు తన రాజ్యమును ఈ భూమి మీదికి తెచ్చునట్లును, ఆయన చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్టు ఈ భూమి మీద కూడా సంపూర్ణంగా నెరవేరునట్లు చేయవలెననియు మనము దేవునికి విన్నవించుకొనవలెనని యేసు మనకు నేర్పించాడు.

ఈ నూతన సృష్టిని గూర్చి లేఖనము అంత తరచుగా చెప్పకపోయినప్పటికిని, చెప్పినప్పుడు మాత్రం, విమోచింపబడిన మానవుల అంతిమ గమ్యము ఆకాశములందుండదు, కాని వినూత్నపరచబడిన భూమి మీద ఉండుననే విషయాన్ని అది సువిదితం చేస్తుంది. ఉదాహరణకు, యెషయా 65:17-19 ద్వారా, దేవుని ప్రజలు వినూత్నపరచబడిన పరిశుద్ధ యెరూషలేము పట్టణములో నివసిస్తారనే విషయాన్ని మనము నేర్చుకొనుచున్నాము. మరియు ప్రకటన 21:2లో, ఈ నూతన యెరూషలేము పట్టణము నూతన భూమి మీద ఉండుననే విషయాన్ని మనము చూడవచ్చు. ప్రకటన 21:1-5లో యోహాను ఏమని వ్రాస్తున్నాడో గమనించండి:

> అంతట నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని చూచితిని . . . నేను నూతనమైన యెరూషలేము అను ఆ పరిశుద్ధపట్టణము . . . పరలోకమందున్న దేవుని యొద్దనుండి దిగి వచ్చుట చూచితిని. అప్పుడు ఇదిగో దేవుని నివాసము మనుష్యులతో కూడ ఉన్నది, ఆయన వారితో కాపుర ముండును, వారాయన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> ప్రజలైయుందురు, దేవుడు తానే వారి దేవుడైయుండి వారికి తోడైయుండును . . . అని సింహాసనములోనుండి వచ్చిన గొప్ప స్వరము చెప్పుట వింటిని. అప్పుడు సింహాసనాసీనుడైయున్నవాడు "ఇదిగో సమస్తమును నూతనమైనవిగా చేయుచున్నానని చెప్పెను . . ." (ప్రకటన 21:1-5)

దేవుడు పరలోకమందు నూతన యెరూషలేమును సిద్ధపరుస్తున్నాడనే విషయాన్ని ఇచ్చట మనము గమనిస్తున్నాము. నూతన భూమి సిద్ధమైనప్పుడు, ఆయన నూతన యెరూషలేమును తన ప్రజల మధ్య, నూతన భూమియందు నివాసముండువారి మధ్య నుండు తన పరిశుద్ధ నివాసముగా భూమి మీదికి తెచ్చును. దేవుడు నిత్యత్వము నిమిత్తమై మనలను పరలోకమునకు తీసికొని వెళ్లవలెననేది మాత్రమే ఆయన ప్రణాళికయై యుండినట్లయితే, నూతన భూమిని సృష్టించాల్సిన అవసరమే ఉండదు. కాని మనమిచ్చట చదువుతున్నట్టుగా, మనకు నిత్య నివాసమై యుండునట్లు దేవుడు సమస్తమును, లోకముతో సహా, నూతనమైనదానిగా చేయుచున్నాడు.

ఆదిమ సంఘ పితామహుడైన అగస్టీన్, హిప్పో పట్టణములో పేరు ప్రఖ్యాతులు గాంచి క్రీ.శ. 354-430 వరకు జీవించినవాడు, నూతన భూమిని గూర్చి సుప్రసిద్ధమైన తన ది సిటి ఆఫ్ గాడ్, 20వ పుస్తకం, 16వ అధ్యాయంలో ఈ క్రింది విధంగా రచించాడు:

> ఒక ఉత్తమమైన విషయము నిమిత్తమై లోకమే వినూత్నపరచబడుచుండగా, మానవులు తమ్మునుతాము తమ శరీరములలో ఉత్తమమైన విషయం కొరకు వినూత్నపరచుకొనడం బాగుగా సముచితమైనదై యుండును.

> దేవుడు సమస్తమును వినూత్నపరచు ఒక దినం రాబోతున్నది. ఈ విషయాన్ని మనము ముఖ్యంగా, పరలోకమందున్న మా తండ్రీ, నీ రాజ్యము వచ్చును గాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరున్నట్టు భూమియందును నెరవేరును గాక అని చెప్పుచూ, యేసు మనకు, ఆయన శిష్యులకు ప్రార్థన చేయ నేర్పించిన వినసొంపైన మాటలలో వినవచ్చు. మనమిప్పుడు పరలోక సంబంధమైన వాస్తవికతలు భూసంబంధమైన వాస్తవికతలు అగుట కొరకు — దేవుడు పరిశుద్ధపరచబడినప్పుడు, సకల విషయాలు సరైనవై యున్నప్పుడు, నీతి మరియు మహిమ మరియు సత్యము మరియు ప్రేమ ఏలుబడి చేయునప్పుడు అన్ని విషయాలు కొనసాగు విధానము వాస్తవికమగుట కొరకు — వేచియున్న కాలములో జీవిస్తున్నామనేది అతికీలకమైన, అతి ప్రధానమైన, ప్రాథమికమైన క్రైస్తవ ఆలోచనయైయున్నది. పరలోకమును గూర్చిన ఈ వాస్తవికతలు భూసంబంధమైన వాస్తవికతలు అగుననేది క్రైస్తవులముగా మన నిరీక్షణ, మన ఖచ్చితమైన నిరీక్షణయై యున్నది, మరియు నూతన సృష్టి, మన నిత్య నివాసముగా లేఖనములు వాగ్దానము చేయుచున్నది మరియు నిరీక్షించుచున్నది కూడా ఇదే.

— డా. జోనతాన్ పెన్నింగ్టన్

నూతన భూమి మన కడపటి నివాసమై యుండుననే వాస్తవమును గూర్చిన దృష్టికోణమును మనము కోల్పోయినట్లయితే, వాస్తవికత యొక్క భౌతిక కోణాల నుంచి మనలను మనము తెంచుకొని వేరగుటకును, భూమిపై నున్న శరీర సంబంధమైన ఉనికి ఆశీర్వాదమునకు బదులుగా ఒక అనర్ధకమై యున్నదని అనుకొనడానికిని మనకు సులభమవుతుంది. కాని భూమియే మన శాశ్వతకాల నివాసమని మనము గుర్తించినప్పుడు, ప్రస్తుతము మనము జీవిస్తున్న లోకము ఒక ఆశీర్వాదమనియు, రాబోవుచున్న లోకంలో దేవుడు మన కోసం దాచియుంచిన అందచందాలు మరియు ఆశీర్వాదము యొక్క పుర్వానుభవమనియు అర్ధమవుతుంది.

## ముగింపు

అపొస్తలుల విశ్వాస ప్రమాణమును గూర్చిన ఈ పాఠంలో, మనము మన దృష్టిని రక్షణ అనే అంశముపై కేంద్రీకరించాము. పాపము యొక్క సమస్య దృష్ట్యా, పాపముల క్షమాపణ, దేవుని కృపావరము, మరియు మానవుల బాధ్యత వహించు పాత్రను గూర్చి మనము చెప్పుకున్నాము. మరణమునకు సంబంధించిన శాపము, జీవమును గూర్చిన సువార్త, మరియు క్రీస్తునందలి విమోచనమును నేర్చుకొనుట ద్వారా శరీర పునరుత్థానమును గూర్చిన సిద్ధాంతమును మనము అన్వేషించాము. అది ఆరంభమగు సమయము, దాని శ్రేష్ఠత్వము మరియు దాని స్థానముతో సహా, నిత్య జీవము యొక్క స్వభావమును గూర్చి మనము నేర్చుకున్నాము.

రక్షణకు సంబంధించిన ఈ పాఠంలో, అపొస్తలుల విశ్వాస ప్రమాణము దాని దృష్టిని, గత రెండువేల సంవత్సరముల యందంతటను సంఘము బలపరచిన మన సామాన్య ఒప్పుకోలు యొక్క అతి ముఖ్యమైన అంశాలపై కేంద్రీకరించుచున్నదని మనము చూశాము. ఇతర సాంప్రదాయములు మరియు శాఖోపశాఖలకు సంబంధించిన క్రైస్తవులతో మాటలాడునప్పుడు మనము ఈ సామాన్య సిద్ధాంతములను మనస్సులో ఉంచుకొన్నట్లయితే, అపొస్తలుల విశ్వాస ప్రమాణమును రూఢిపరచువారితో కూడా ఉండాల్సిన ఐక్యతను ఉద్ఘాటించడానికి, మరియు రూఢిపరచనివారిని సరిదిద్దడానికి మనకొక గట్టి పునాది ఉన్నదని మనము కనుగొంటాము. అంతమాత్రమేగాక, మనము మన దృష్టిని రక్షణకు సంబంధించిన ఈ అతిప్రధానమైన సిద్ధాంతములపై కేంద్రీకరించునప్పుడు, దేవుడు ఈ లోకంలో చేయుచున్న దానికి సంబంధించిన సువిశాల దృష్టికోణాన్ని చూడటానికి, మరియు ఆయన ప్రేమ మరియు కృపనుబట్టి ఆయనను స్తుతించడానికిగల కారణములను అధికంగా కనుగొనడానికి మనకు సహాయకరంగా ఉంటుంది.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.